ఎడిటర్ : రత్నం నారరాజు

RNI . TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
బుధవారం
13 ఆగస్టు 2025
సంపుటి : 359
సంచిక : 2
పేజీలు : 8
వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa

Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna



తరంగాలు

రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.


సంప్రదించండి...

94949 23460


# ఉద్యోగులకు సెలవులు రద్దు

## తెలంగాణకు భారీ వర్ష సూచనతో అప్రమత్తం

- 72 గంటలు అప్రమత్తంగా ఉండాలని ఆదేశం
- కరెంట్, మంచినీటి ఇబ్బంది రాకుండా చర్యలు
- అధికారులు, కలెక్టర్లతో సిఎం రేవంత సమీక్ష






హైదరాబాద్,ఆ

తెలంగాణలో రానున్న మూడు రోజులు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికలతో ప్రభుత్వం అప్రమత్తం అయ్యింది. అధికారులు, జిల్లా కలెక్టర్లు, మంత్రులు అప్రమత్తంగా ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. మూడు రోజుల పాటు అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది సెలవులు రద్దు చేయాలని ఆదేశించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో అన్ని జిల్లాల కలెక్టర్లు, ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. -మిగతా 2 లో



## బంగారం దిగుమతులపై సుంకాలు ఉండవు..

- దీనిపై అధ్యక్షుడు ట్రంప్ తాజాగా క్లారిటీ

న్యూఢిల్లీ,

రెండోసారి అమెరికా అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన డొనాల్డ్ ట్రంప్ సంచలన నిర్ణయాలు తీసుకుంటున్నారు. ముఖ్యంగా భారత్ సహా ప్రపంచంలోని పలు దేశాలపై సుంకాల మోత మోగిస్తున్నారు. రష్యా చమురు కొనుగోలు కారణంతో న్యూఢిల్లీపై ఏకంగా 50 శాతం సుంకాలు విధించిన విషయం తెలిసిందే. ప్రస్తుతం 25 శాతం టారిఫ్ అమల్లోకి వచ్చింది. ఆగస్టు 27 నుంచి మిగతా 25 శాతం టారిఫ్ అమలులోకి రానుంది. అయితే, ట్రంప్ నిర్ణయంతో దిగుమతి చేసుకునే బంగారు కడ్డీలపై సుంకాల పెంపు వర్తిస్తుందా? లేదా? అనే విషయంపై సందిగ్ధత నెలకొంది. దీనిపై అధ్యక్షుడు ట్రంప్ తాజాగా క్లారిటీ ఇచ్చారు. ఈ మేరకు కీలక ప్రకటన చేశారు. 'బంగారం' లాంటి వార్త చెప్పారు. బంగారం దిగుమతులపై అదనపు సుంకాలు ఉండవని స్పష్టం చేశారు.ఒక కేజీతోపాటు 100 ఔన్సుల -మిగతా 2 లో



## బీఆర్ఎస్ కదనభేరీ సభ మరోమారు వాయిదా

- భారీ వర్షాల నేపథ్యంలో వాయిదా వేసినట్లు ప్రకటన
- బీఆర్ఎస్ పార్టీ నేత గంగుల కమలాకర్.. తన ఎక్స్ ఖాతా వేదికగా ప్రకటన
- వాతావరణం అనుకూలించిన తర్వాతే ఈ సభ నిర్వహణ
- త్వరలోనే మళ్లీ సభ నిర్వహణ తేదీ ప్రకటిస్తామన్న గంగుల

కరీంనగర్,

కరీంనగర్ వేదికగా బిఆర్ఎస్ నిర్వహించ తలపెట్టిన భారీ బహిరంగ సభను వాయిదా వేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుకు ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలనే ఉద్దేశ్యంతో బీఆర్ఎస్ పార్టీ కదనభేరి పేరిట నిర్వహించ తలపెట్టిన బీసీ గర్జన సభను మరోసారి వాయిదా వేసింది. భారీ వర్ష సూచన నేపథ్యంలో ఈ భారీ బహిరంగ సభను వాయిదా వేస్తున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు కరీంనగర్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ నేత గంగుల కమలాకర్.. తన ఎక్స్ ఖాతా వేదికగా ప్రకటన చేశారు. భారీ వర్ష సూచన కారణంగానే ఈ సభను వాయిదా -మిగతా 3 లో



## మూగజీవాలైన కుక్కలు పెద్ద సమస్య కాదు..

సుప్రీం ఆదేశాలపై రాహుల్ గాంధీ

న్యూఢిల్లీ,

ఢిల్లీ వీధుల్లో కుక్కలు కనిపించరాదని సుప్రీంకోర్టు సోమవారం ఢిల్లీ ప్రభుత్వ అధికారులను ఆదేశించిన విషయం తెలిసిందే. వీధి కుక్కలన్నింటినీ సాధ్యమైనంత త్వరితంగా స్టెరిలైజ్ చేసి షెల్టర్లకు తరలించాలని సుప్రీంకోర్టు ఢిల్లీ-ఎన్‌సీఆర్ అధికారులను ఆదేశించింది. అయితే, దేశ అత్యున్నత న్యాయస్థానం ఆదేశాలపై జంతు ప్రేమికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఈ నేపథ్యంలో సుప్రీం ఆదేశాలపై కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తాజాగా స్పందించారు. మనం రోజు రోజుకూ సైన్స్, మానవత్వం లేని ప్రాచీన యుగంలోకి వెళ్లిపోతున్నట్లు ఉందని వ్యాఖ్యానించారు. 'మూగజీవాలైన కుక్కలు సమాజంలో పెద్ద సమస్య కాదు. వాటిని పూర్తిగా నిర్మూలించడం సరైన చర్య కాదు. ప్రజలకు భద్రత కల్పించాలనుకుంటే వాటికి స్టెరిలైజేషన్, టీకాలు వేయడం వంటి చర్యలు -మిగతా 2 లో

## బండి సంజయ్‌కు కేటీఆర్ లీగల్ నోటీస్ జారీ

- నిరాధార ఆరోపణలతో ప్రతిష్టకు భంగం




హైదరాబాద్,

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, కల్వకుంట్ల తారక రామారావు మంగళవారం లీగల్ నోటీసులు పంపించారు. ఫోన్ ట్యాపింగ్‌కు సంబంధించి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలు అవాస్తవమని, నిరాధారమైనవని, అవి తన ప్రతిష్టను దిగజార్చే ఉద్దేశంతో చేసినవని కేటీఆర్ లీగల్ నోటీసులో పేర్కొన్నారు. ఈ నెల 8వ తేదీన బండి సంజయ్ నిర్వహించిన పత్రికా సమావేశంలో చేసిన -మిగతా 2 లో

## పాక్ ఆర్మీ చీఫ్‌కు ట్రంప్ బిగ్ గిఫ్ట్..

### బలూచ్ ఆర్మీని అంతర్జాతీయ ఉగ్రసంస్థగా గుర్తించిన అమెరికా

- అసిం మునీర్ పర్యటన వేళ అగ్రరాజ్యం అమెరికా కీలక నిర్ణయం
- తాజాగా మజీద్ బ్రిగేడ్‌ను కూడా బీఎల్ఏలో భాగంగానే భావిస్తున్నట్టు ప్రకటణ



న్యూఢిల్లీ,

పాకిస్థాన్ ఆర్మీ ఫీల్డ్ మార్షల్ సయ్యద్ అసిం మునీర్ పర్యటన వేళ అగ్రరాజ్యం అమెరికా కీలక నిర్ణయం తీసుకుంది. పాకిస్థాన్‌లో ప్రత్యేక దేశం కోసం పోరాడుతూ అక్కడి సైన్యానికి కంటిమీద కునుకు లేకుండా చేస్తున్న బలూచిస్థాన్ లిబరేషన్ ఆర్మీ , దానికి చెందిన మజీద్ బ్రిగేడ్ ను విదేశీ ఉగ్రవాద సంస్థలుగా గుర్తించింది. బీఎల్‌ఏని 2019లోనే.. 'స్పెషల్లీ డెజిగ్నేటెడ్ గ్లోబల్ టెర్రరిస్ట్ (ఎస్‌డీజీటీ)' జాబితాలో చేర్చిన అమెరికా.. తాజాగా మజీద్ బ్రిగేడ్‌ను కూడా బీఎల్‌ఏలో భాగంగానే భావిస్తున్నట్టు ప్రకటించింది. ఈ మేరకు యూఎస్ విదేశాంగ మంత్రి మార్కో రూబియో కీలక ప్రకటన చేశారు. -మిగతా 2 లో

## గెలుపు కోసం బీఆర్ఎస్, బీజేపీల వ్యూహాలు

### రేవంత్‌రెడ్డికి సవాల్‌గా జూబ్లీహిల్స్

- బీసీ రిజర్వేషన్లతో పాటు.. స్థానిక ఎన్నికలు
- ఇక్కడ ఉనికిని చాటితేనే రేవంత్ నాయకత్వానికి సవాల్ ఉండదు



హైదరాబాద్

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక, బిసి రిజర్వేషన్లు, పార్టీ మారిన ఎమ్మెల్యేలపై చర్య వంటి సమస్యలు ఇప్పుడు కాంగ్రెస్‌కు సవాల్‌గా మారనున్నాయి. కబుర్లతో కాలక్షేపం చేస్తే ఇవి చుట్టుముట్టుకుంటాయి. సమయం దగ్గర పడుతోంది. వీటిని ఎలా పరిష్కరిస్తారన్నది రేవంత్ సమర్థతపైనే ఆధారపడి ఉంటుంది. దీనికితోడు పార్టీలోఐక్యత అన్నది డొల్లగా మారింది. మంత్రులు ఎవరికి వారు యమునా తీరం అన్న చందంగా ఉంది. పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్ష నటరాజన్ -మిగతా 2 లో




## తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం

సృష్టి ఫర్టిలిటీ కేసు సిట్‌కు అప్పగింత

హైదరాబాద్,

సృష్టి ఫెర్టిలిటీ స్కాం కేసును ప్రభుత్వం సిట్‌కు అప్పగించింది. ఇందులో అనేక దందాలు తోడవ్వడంతో దీనిపై లోతైన విచారణ కోసం ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ కేసును సిట్‌కు అప్పగించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. మంగళవారంఈ కేసుకు సంబంధించిన విషయాలను హైదరాబాద్ నార్త్ జోన్ డీసీపీ రష్మీ పెరుమాళ్ -మిగతా 2 లో

## మంత్రి పదవులు ఇస్తే తప్పేంటి..?

- నేను, మా అన్న ఇద్దరం సమర్థులమే..
- కోమటిరెడ్డి మరోసారి సంచలన వ్యాఖ్యలు



హైదరాబాద్

మునుగోడు కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. నేను, మా అన్న ఇద్దరం సమర్థులమే.. ఇద్దరం గట్టిగా ఉన్నాం.. మంత్రి పదవులు ఇస్తే తప్పేంటని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నిలదీశారు. నన్ను పార్టీలోకి తీసుకున్నప్పుడు తెలియదా మేము ఇద్దరం అన్నదమ్ములం ఉన్నామని. పార్లమెంట్ ఎన్నికల సమయంలో రెండవసారి ప్రామిస్ చేసినప్పుడు తెలియదా మేమిద్దరం -మిగతా 2 లో



## నీళ్లు ఇవ్వకుంటే యుద్ధమే..

మళ్లీ వార్నింగ్ ఇచ్చిన బిలావల్ భుట్టో

ఇస్లామాబాద్

పాకిస్థాన్ అదే పనిగా యుద్ధం వార్నింగ్ ఇస్తోంది. పాక్ ఆర్మీ చీఫ్ ఆసిమ్ మునీర్ తర్వాత ఇప్పుడు ఆ దేశ రాజకీయ నేత బిలావల్ భుట్టో( తాజాగా మళ్లీ హెచ్చరిక చేశారు. ఒకవేళ సింధూ జలాలను ఇండియా నిలిపివేస్తే, అప్పుడు -మిగతా 2 లో

# ఉద్యోగులకు సెలవులు రద్దు

(మొదటి తరువాయి)

మంత్రులు శ్రీధర్ బాబు, కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ జితేందర్, ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాల నేపథ్యంలో ముందస్తు చర్యలపై సీఎం రేవంత్ దిశానిర్దేశం చేశారు. భారీ వర్షాలపై 72 గంటలు అప్రమత్తంగా ఉండాలని ఇంచార్జి మంత్రులు, అధికారులకు సూచించిన సీఎం.. రానున్న మూడు రోజులు అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది సెలవులు రద్దు చేయాలని ఆదేశించారు. హైదరాబాద్‌తో పాటు వరద ప్రభావం ఎక్కువగా ఉండే జిల్లాల్లో ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. భారీ వర్షాల నేపథ్యంలో హైదరాబాద్ ట్రాఫిక్ నియంత్రణకు లా అండ్ ఆర్డర్ పోలీసుల సేవలను వినియోగించుకోవాలని సూచించారు. హైదరాబాద్ ట్రాఫిక్ నియంత్రణకు లా అండ్ ఆర్డర్ పోలీసుల సేవలను వినియోగించుకోవాలని సూచించారు. అకస్మిక వరదలు సంభవించినపుడు ఎయిర్ లిఫ్టింగ్ చేసేందుకు అవసరమైన హెలికాప్టర్స్ ఉండేలా చూసుకోవాలని సూచించారు. ఎన్డీఆర్ఎఫ్ సిబ్బందితో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకోవాలని చెప్పారు. విద్యుత్ కు సంబంధించి అత్యవసర సమయాల్లో ఉపయోగించుకునేందుకు వీలుగా మొబైల్ ట్రాన్స్‌ఫర్స్ అందుబాటు లో ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. హైదరాబాద్ లో వరదలపై హైడ్రా అప్రమత్తంగా వ్యవహరించాలని చెప్పారు. 24 గంటలు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. అత్యవసర సమయాల్లో ఫిర్యాదు చేసేందుకు టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయాలని చెప్పారు. స్కూల్స్, కాలేజీలు, ఐటీ- సెక్టార్ ఉద్యోగులకు సంబంధించి సంబంధిత శాఖల అధికారులు తగిన నిర్ణయం తీసుకోవాలన్నారు. భారీ వర్షాల సమయంలో బయటకు రాకుండా ఉండేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. వర్షాలు, వరదలపై మీడియా ద్వారా సమాచారం చేరవేయాలని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. విద్యుత్, తాగునీరు, డ్రైనేజీ సిబ్బందిని అప్రమత్తం చేయాలని పేర్కొన్నారు. భారీ వర్షాలు ఉన్న జిల్లాలకు ముందే సిబ్బందిని తరలించాలని అన్నారు.ఆయా జిల్లాలకు ప్రత్యేక అధికారులను నియమించాలని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో అన్ని శాఖల ఉద్యోగుల సెలవులు రద్దు చేయాలని ఆదేశించారు. అత్యవసర పరిస్థితుల్లో సంప్రదించేందుకు హెల్ప్‌లైన్ నంబర్లు ఏర్పాటు- చేయాలని రేవంత్ అన్నారు. వైద్యులు అత్యవసర పరిస్థితుల్లో సేవలు అందించేందుకు సిద్ధంగా ఉండాలని తెలిపారు. హైదరాబాద్‌లో వరద ప్రభావిత ప్రాంతాలకు ప్రజలు వెళ్లకుండా చూడాలని స్పష్టం చేశారు. కంట్రోల్ రూమ్ ద్వారా అధికారులను అప్రమత్తం చేయాలని తెలిపారు. భారీ వర్షాలు, రెడ్ అలర్ట్ ఉన్న జిల్లాల్లో సీనియర్ అధికారులను నియమించాలని అన్నారు.

## మూగజీవాలైన కుక్కలు
# పెద్ద సమస్య కాదు..

(మొదటి తరువాయి)

తీసుకోవాలి' అని సూచించారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్టు పెట్టారు. వీధి కుక్కలు కనిపించకూడదు వీధి కుక్కల కాటు వల్ల రేబీస్ వ్యాధి వ్యాప్తి చెందుతోందని, ముఖ్యంగా పిల్లలు దీనికి గురవుతుండడంతో పరిస్థితి చాలా దయనీయంగా ఉందని సుప్రీంకోర్టు పేర్కొంది. వెంటనే వీధి కుక్కల కోసం షెల్టర్లు ఏర్పాటు చేయాలని కోర్టు ఆదేశించింది. దాదాపు 5,000 వీధి కుక్కల కోసం 6 నుంచి 8 వారాలలో షెల్టర్లు ఏర్పాటు చేయాలని అధికారులకు సుప్రీంకోర్టు స్పష్టంచేసింది. తమ ఆదేశాలకు అవరోధాలు కల్పించడానికి వ్యక్తులు కాని, సంస్థలు కాని ప్రయత్నిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జస్టిస్ పార్డీవాలా, జస్టిస్ ఆర్ మహదేవన్‌తో కూడిన ధర్మాసనం హెచ్చరించింది. అవసరమైతే కోర్టు ధిక్కరణ ప్రక్రియ చేపడతామని కూడా ధర్మాసనం హెచ్చరించింది. వీధి కుక్కలను పట్టుకోవడానికి వచ్చే సిబ్బందిని ఎవరైనా అడ్డుకుంటే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని తెలిపింది.

# మంత్రి పదవులు ఇస్తే తప్పేంటి..?

(మొదటి తరువాయి)

అన్నదమ్ములం ఉన్నామని. ఒడ్డు దాటే వరకు ఓడ మల్లయ్య ఒడ్డు దాటాక బోడి మల్లయ్య అన్న చందంగా ఉందని కాంగ్రెస్ నాయకత్వంపై రాజగోపాల్ రెడ్డి నిప్పులు చెరిగారు.మునుగోడు ప్రజలకు అన్యాయం జరిగితే రాజగోపాల్ రెడ్డికి అన్యాయం జరిగినట్టే. నాకు అన్యాయం జరిగితే పర్వాలేదు కానీ మునుగోడు ప్రజలకు అన్యాయం చేయొద్దని గత ప్రభుత్వానికి చెప్పినా ఇప్పుడు కూడా చెప్తున్నా.. మీరు మాటిచ్చారు ఇచ్చినప్పుడు ఇవ్వండి కానీ అప్పటివరకు మాత్రం మునుగోడు అభివృద్ధికి సహకరించి ఒక్క రూపాయి కూడా ఆపొద్దు. ఇస్తామన్నమాట ఆలస్యమైంది సమీకరణాలు కుదరటం లేదు అంటున్నారు. ఎందుకు కుదరటం లేదు సమీకరణలు? ఎవరడ్డుకుంటున్నారు నాకు మంత్రి పదవి రాకుండా అని రాజగోపాల్ రెడ్డి నిలదీశారు. 9 మంది ఎమ్మెల్యేలు ఉన్న ఖమ్మం జిల్లాకి ముగ్గురు మంత్రులు ఉన్నారు. 11 మంది ఎమ్మెల్యేలు ఉన్న నల్గొండ జిల్లాకు ముగ్గురు మంత్రులు ఉండడం తప్పా. ఇద్దరం అన్నదమ్ముల్లో ఇద్దరం సమర్థులమే, ఇద్దరం గట్టి వాళ్లమే. ఇద్దరికీ మంత్రి పదవులు ఇస్తే తప్పేంటి. ఆలస్యమైనా సరే నేను ఓపిక పడుతున్న. ఈ ప్రాంతానికి అన్యాయం చేయొద్దు.. మునుగోడు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలి. భువనగిరి పార్లమెంటు నుండి ఎంపీగా పని చేశాను. నల్గొండ జిల్లాకు ఎమ్మెల్సీగా పని చేశాను. నల్గొండ జిల్లాలో ఉన్న నియోజకవర్గాలలో మునుగోడు నియోజకవర్గం వెనుకబడి ఉంది. ప్రభుత్వ దవాఖానక పోతే పేదోడికి న్యాయం జరగాలి, ప్రైవేటు ఆసుపత్రులు ప్రైవేటు పాఠశాలలు పేదవాడి రక్తం తాగుతున్నాయి. పేదవాళ్లకు అండగా ఉండాలని నేను కష్టపడుతున్న. ఆ భగవంతుడు ఏ పదవి ఇచ్చినా మునుగోడు ప్రజల కోసమే కానీ నా కోసం కాదు అని రాజగోపాల్ రెడ్డి పేర్కొన్నారు

# తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం

(మొదటి తరువాయి)


మీడియాకు వెల్లడించారు. సృష్టి కేసును సీసీఎస్ సిట్‌కి బదిలీ చేసినట్లు తెలిపారు. ఈ కేసులో 25 మంది నిందితులను అరెస్ట్ చేశామని వెల్లడించారు. సృష్టి కేసులో 8 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశామని వివరించారు. ఓ కేసులో సృష్టి యాజమాన్యం బాధితులకు చనిపోయిన బిడ్డను చూపించారని చెప్పుకొచ్చారు. మరో కేసులో రూ.15 లక్షలు ఎక్కువగా ఇవ్వాలని సృష్టి యాజమాన్యం డిమాండ్ చేసిందని తెలిపారు డీసీపీ రష్మీ పెరుమాళ్. విశాఖపట్నంలో కూడా సరోగసీ పేరుతో మోసం చేశారని డీసీపీ రష్మీ పెరుమాళ్ పేర్కొన్నారు. బాధితులకు ఇచ్చిన బేబీ గర్ల్‌కి డీఎన్‌ఏ టెస్ట్ చేసి సరి పోల్చినప్పుడు ఈ వ్యవహారం బయట పడిందని వెల్లడించారు. ఈ కేసులో చాలామంది డాక్టర్ల ప్రమేయం ఉందని తెలిపారు. విశాఖపట్నంలోని డాక్టర్లు విద్యులత, రవిను అరెస్ట్ చేశామని పేర్కొన్నారు. వైజాగ్‌కి చెందిన డాక్టర్ విద్యులతతో పాటు- డాక్టర్ రవి, డాక్టర్ ఉషను అరెస్ట్ చేశామని వివరించారు. సికింద్రాబాద్‌లో ఉన్న హాస్పిటల్‌ను కేవలం కన్సల్టెన్సీగా మాత్రమే వాడుకున్నారని గుర్తుచేశారు. ఇక్కడ పేరుతో శాంపిల్స్ తీసుకుంటున్నారని చెప్పారు. మిగతా సరోగసీ ప్రాసెస్ అంతా వైజాగ్‌లో చేస్తున్నారని తెలిపారు. ఈ కేసులో ఇప్పటివరకు 25 మందిని అరెస్ట్ చేశామని వెల్లడించారు డీసీపీ రష్మీ పెరుమాళ్. వీరిలో చాలామంది మహిళలు ఉన్నారని... మహిళా నిందితుల్లో చాలామంది అండాలు అమ్ముకున్న వారు ఉన్నారని, సరోగసీ తల్లులుగా నటించిన వాళ్లు ఉన్నారని తెలిపారు. ఎవరైనా దంపతులు సరోగసీ కోసం అప్రోచ్ అవగానే.. వాళ్లకు కొన్నిరోజుల తర్వాత ఒక ఫేక్ అల్ట్రా స్కాన్ రిపోర్ట్ పంపుతారని చెప్పుకొచ్చారు. సరోగసీ పద్ధతిలో మీకు పుట్టబోయే పాప స్కానింగ్ రిపోర్ట్ అని చెబుతారని అన్నారు. అదే సమయంలో డాక్టర్ నమ్రత ఏజెంట్లు- ఓ గర్భిణిని వెతికి పెడతారని తెలిపారు. 9 నెలల తర్వాత వైజాగ్‌లో డెలివరీ చేసి.. ఆ శిశువును సరోగసీ ద్వారా పుట్టిన పాప అని చెప్పి దంపతులకు అప్పగిస్తారని నార్త్ జోన్ డీసీపీ రష్మీ పెరుమాళ్ పేర్కొన్నారు.

# గెలుపు కోసం బిఆర్ఎస్, బీజేపీల వ్యూహాలు

(మొదటి తరువాయి)

పెత్తనం కూడా ఎక్కువగా కనిపిస్తోంది. సొంతంగా సమీక్షలు, పాదయాత్రలు చేస్తూ ఆమె పార్టీలో రాజకీయేతర శక్తిగా మారుతున్నారు. జూబ్లీహిల్స ఉప ఎన్నికలో గెవడంతో పాటు, బిసి రిజర్వేషన్లకు అనుగుణంగా స్థానిక ఎన్నికలు నిర్వహించడం ద్వారా పార్టీలో బలిమి చాటుకోవడం ద్వారా సిఎం రేవంత్ తన స్థానాన్ని పదిలం చేసుకోవాల్సి ఉంటుంది. ఈ ఎన్నిక కాంగ్రెస్ నేతలకన్నా సిఎం రేవంత్‌కు జీవన్మరణ సమస్యగా మారింది. ఇక్కడ ఉనికిని చాటితేనే రేవంత్ నాయకత్వానికి సవాల్ ఉండదు. ఇప్పటికే రేవంత్‌పై ముప్పేట దాడి చేస్తున్న కాంగ్రెస్ నేతలు ఉప ఎన్నికలో కాంగ్రెస్ ఓడిపోతే బంతాట ఆడు కుంటారు. అలాగే పదిమంది ఎమ్మెల్యలే వ్యవహారంలో తేడావచ్చి ఉప ఎన్నికలు వచ్చినా కాంగ్రెస్ పార్టీకి మైనస్ కాగలదు. అందుకే సాధారణ ఎన్నికల కన్నా, ఉప ఎన్నికలు, స్థానిక ఎన్నికలు సవాల్‌గా మారనున్నాయి. బిసి రిజర్వేషన్లు ప్రకటించి, కేంద్రానిదే తప్పంటూ బట్టకాల్చి మీదవేసే ప్రయత్నాలు కూడా ఫలించవని తెలుసుకోవాలి. బిజెపి ఈ విషయంలో రేవంత్‌ను చెండాడేందుకు ఇప్పటికే రకరకాలుగా విమర్శలు చేస్తోంది. రిజర్వేషన్ల గండం ఎలా గట్టెక్కుతారన్నది కూడా ఇక్కడ ముఖ్యమే. చావోరేవో తేల్చుకునేందుకు రేవంత్ రెడ్డి సిద్ధం కావాల్సిన తరుణమిది. రానున్న ఎన్నికలో ఎక్కడ ఓటమిపాలైనా రేవంత్‌రెడ్డి ప్రతిష్ఠకే భంగం వాటిల్లే ప్రమాదం ఉంది. జూబ్లీహిల్స్‌కు సంబంధించి ఓ వైపు అభ్యర్థి ఎంపికకు కసరత్తు చేస్తూనే మరోవైపు కాంగ్రెస్‌కు తిరుగులేదన్న సంకేతాలు పంపేందుకు రేవంత్ ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు. ఇకపోతే జూబ్లీహిల్స్ రాజకీయం క్షేత్రస్థాయికి చేరింది. అన్ని పార్టీలు ఉప ఎన్నికల పోరును కార్యక్షేత్రంలోనే తేల్చుకునేందుకు సమాయత్తమవుతున్నాయి. విపక్ష బిఆర్ఎస్ కూడా ఈ ఎన్నికను ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. మాగంటి గోపీనాథ్ అకాల మరణంతో ఇప్పుడు ఎన్నిక అనివార్యమయ్యింది. అందువల్ల బిఆర్ఎస్ ఈ స్థానాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుని పోరాడబోతున్నది. కాంగ్రెస్ వైఫల్యాలనే ఎక్కువగా ప్రచారానికి ఉపయోగించుకోనుంది. ఇక్కడ గెలవడం ద్వారా ఒకే దెబ్బకు రెండు పిట్టలు అన్న చందంగా కార్యాచరణ సిద్దం చేసుకుంటోంది. ఇక్కడ విజయం సాధించి తెలంగాణలో ఇక బిజెపి, కాంగ్రెస్‌లకు స్థానం లేదని నిరూపించాలన్న పట్టుదలతో బిఆర్ఎస్ ఉంది. మరోవైపు ఈ ఉపఎన్నికకు అన్ని రాజకీయ పార్టీలు సమాయత్త మవుతున్నాయి. ఇప్పటికే ప్రధాన పార్టీలు వ్యూహరచన లో తలమునకలై ఉన్నాయి. ఎలాగైనా సరే సిట్టింగ్ స్థానాన్ని నిలబెట్టుకోవాలన్న పట్టుదలతో బిఆర్ఎస్, ఈ ఎన్నికల్లో గెలిచి సత్తా చాటాలని భాజపా భావిస్తోంది. మరోవైపు అధికార కాంగ్రెస్ పట్టు సాధించేందుకు పావులు కదుపుతోంది. బిఆర్ఎస్, కాంగ్రెస్ తమ అభ్యర్థులు ఎవరన్నది బహుశా ఎన్నికల ప్రకటన వచ్చే వరకు నానబెట్టడం

# నీళ్లు ఇవ్వకుంటే యుద్ధమే..



(మొదటి తరువాయి)

యుద్ధం చేయడం తప్ప పాకిస్థాన్‌కు మరో అవకాశం లేదని భుట్టో పేర్కొన్నారు. ఇండియా ఇప్పటికే తమకు తీవ్రమైన నష్టం చేసిందని, పాకిస్థానీలందరూ ప్రధాని మోదీకి వ్యతిరేకంగా పోరాటం చేయాలని మాజీ విదేశాంగ మంత్రి బిలావల్ భుట్టో పిలుపునిచ్చారు.సింధ్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. మోదీ నేతృత్వంలోని భారత ప్రభుత్వ చర్యలు పాకిస్థాన్‌కు నష్టాన్ని మిగిల్చాయని, ప్రజలందరూ ఐక్యంగా ప్రధాని మోదీకి వ్యతిరేకంగా పోరాటం చేయాలని అన్నారు. పాకిస్థానీ ప్రజలను రెచ్చగొట్టిన భుట్టో.. ఆరు నదులను తీసుకువచ్చేందుకు పాకిస్థానీలు శక్తివంతంగా ఉన్నట్లు చెప్పారు. ఒకవేళ ఇండియా ఇదే వైఖరితో కొనసాగితే, అప్పుడు తమకు దారులు లేవని, జాతి ప్రయోజనాలను కాపాడుకునేందుకు యుద్ధమే శరణ్యం అవుతుందని భుట్టో అన్నారు. మేం ఏమీ యుద్ధం ప్రారంభించడం లేదని, కానీ ఒకవేళ సింధూర్ లాంటి దాడి చేయాలనుకుంటే, పాకిస్థాన్‌లోని ప్రతి ప్రావిన్సుకు చెందిన ప్రజలు పోరాడేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు.ఆ యుద్ధంలో ఇండియా ఓడిపోతుందని, తామేమీ వెనక్కి తగ్గబోమని భుట్టో తెలిపారు.

## బంగారం దిగుమతులపై
# సుంకాలు ఉండవు..

(మొదటి తరువాయి)

(2.8 కిలోల) బంగారు కడ్డీలు సుంకాల పరిధిలోకి వస్తాయని అమెరికా కస్టమ్స్ అధికార వర్గాలు ఇటీవలే పేర్కొన్న విషయం తెలిసిందే. ఈమేరకు జులై 31న ఓ ప్రకటన విడుదల చేశారు. అదే సమయంలో గోల్డ్ బార్‌లపై సుంకాల విధింపుపై ట్రంప్ క్లారిటీ ఇస్తూ త్వరలోనే ఒక ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌ను జారీ చేస్తారని వైట్‌హౌస్ అధికార వర్గాలు వెల్లడించాయి. దీంతో ఈ విషయంలో గందరగోళం నెలకొంది. ఇదే సమయంలో పసిడి ధరలు కూడా అమాంతం పెరిగాయి. దీంతో ట్రంప్ తాజాగా క్లారిటీ ఇచ్చారు. ఈ మేరకు బంగారంపై సుంకాలు విధించబోమంటూ ట్రూత్ సోషల్ మీడియా వేదికగా ప్రకటన చేశారు. 'బంగారంపై సుంకాలు ఉండవు' అని రాసుకొచ్చారు.

# బీఆర్ఎస్ కదనభేరీ సభ మరోమారు వాయిదా

(మొదటి తరువాయి)

వేసినట్లు- ఆయన తెలిపారు. రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తున్నాయని.. అందులో భాగంగా ఆగస్ట్ 14, 15, 16, 17 తేదీల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ ఇప్పటికే సూచించిందని వివరించారు. ఈ క్రమంలో ఈ కదన భేరి సభను వాయిదా వేసినట్లు- తెలిపారు. అయితే వాతావరణం అనుకూలించిన తర్వాత ఈ సభను నిర్వహించాలని పార్టీ అగ్రనాయకత్వం భావిస్తుందని పేర్కొన్నారు. సభను మళ్లీ ఎప్పుడు నిర్వహించనున్నది మరికొద్ది రోజుల్లో నిర్ణయించి.. ప్రకటిస్తామని గంగుల కమలాకర్ పేర్కొన్నారు. ఈ విషయాన్ని పార్టీ నేతలు, కార్యకర్తలు గమనించాలని సూచించారు. తొలుత ఆగస్ట్ 8వ తేదీన కరీంనగర్ వేదికగా ఈ కదన భేరీ సభ నిర్వహించాలని బీఆర్ఎస్ పార్టీ నాయకత్వంనిర్ణయించింది. కానీ ఎందుకో.. ఈ సభను ఆగస్ట్ 14వ తేదీకి వాయిదా వేసినట్లు ప్రకటించింది. కానీ భారీ వర్షాల నేపథ్యంలో ఈ సభను మరోసారి వాయిదా వేశారు. ఈ సభ ఏర్పాటుపై వాయిదాల పర్వం కొనసాగడానికి వెనుక ఉన్న కారణాలు ఏమై ఉంటాయనే ఒక చర్చ అయితే రాజకీయ వర్గాల్లో బలంగా సాగుతోంది. అయితే వర్షాల కారణంగానే బీసీ కదన భేరి సభను వాయిదా వేస్తున్నట్లు- కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ప్రకటించారు. ప్రస్తుతం సభ నిర్వహణకు అన్నీ ఏర్పాట్లు- జరుగుతున్నాయని, అయితే.. వాతావారణ శాఖ చెప్పిన అంశాలను పరిగనణలోకి తీసుకొని వాయిదా వేస్తున్నట్లుగా పేర్కొన్నారు. భేరి ఎప్పుడు నిర్వహించే విషయాన్ని.. తదుపరి ప్రకటిస్తామని, బీఆర్ఎస్ కార్యకర్తలు, అభిమానులు ఈ విషయాన్ని గమనించాలని ఆ ప్రకటనలో కోరారు.

# పాక్ ఆర్మీ చీఫ్‌కు ట్రంప్ బిగ్ గిఫ్ట్..

(మొదటి తరువాయి)

ఇటీవలే కాలంలో బీఎల్ఏకు చెందిన మజీద్ బ్రిగేడ్ పాక్‌లోని పలు ప్రాంతాల్లో వరుస దాడులకు పాల్పడుతున్న విషయం తెలిసిందే. పాక్ సైన్యమే లక్ష్యంగా ఆత్మాహుతి దాడులు నిర్వహిస్తోంది. 2024లో కరాచీ ఎయిర్‌పోర్ట్, గ్వాదర్ పోర్ట్ అథారిటీపై బీఎల్ఏ దాడులు చేపట్టింది. ఇక ఈ ఏడాది అంటే 2025లో జాఫర్ ఎక్స్‌ప్రెస్ హైజాక్ చేసి దాదాపు 300 మంది ప్యాసింజర్లను బందీలుగా చేసుకుంది. పాక్ ప్రత్యేక ఆపరేషన్ చేపట్టి వారిని విడిపించింది. ఈ రైలు హైజాక్ ఘటనలో 31 మంది పౌరులు, పాక్ సైనికులు చనిపోయారు. ఇలా వరుస దాడులతో బలూచ్ ఆర్మీని ఉగ్రసంస్థగా గుర్తించాలని పాక్ కోరుతూ వస్తోంది. అయితే, ప్రస్తుతం అధిక టారిఫ్‌ల నేపథ్యంలో భారత్-అమెరికా మధ్య ఉద్రిక్తతలు నెలకొన్న విషయం తెలిసిందే. ఇదే సమయంలో పాక్‌తో అగ్రరాజ్యం బంధం బలపడుతోంది. ఇప్పటికే దాయాదితో వ్యాపారం చేసేందుకు అమెరికా ఒప్పందం కూడా చేసుకుంది. ఇదే సమయంలో పాక్ ఆర్మీ చీఫ్ అసిం మునీర్ సైతం రెండు నెలల్లో రెండోసారి యూఎస్ పర్యటనకు వెళ్లారు. ఆయన పర్యటన కొనసాగుతున్న వేళ అమెరికా నుంచి ఈ ప్రకటన వెలువడటం గమనార్హం.

## బండి సంజయ్‌కు కేటీఆర్
# లీగల్ నోటీస్ జారీ

(మొదటి తరువాయి)



ఆరోపణలపై కేటీఆర్ ఈ నోటీసులను పంపించారు. బండి సంజయ్ చేసిన ఆరోపణలు నిరాధారమైనవని, దురుద్దేశ పూరితమైనవని కేటీఆర్ తరపు న్యాయవాదులు నోటీసులో తెలిపారు. బండి సంజయ్ తన హోదాను దుర్వినియోగం చేస్తూ, ప్రజల్లో తన ప్రతిష్టను దిగజార్చడానికి ప్రయత్నిస్తున్నారని మాజీ మంత్రి కేటీఆర్ ఆరోపించారు. కేవలం రాజకీయంగా వార్తల్లో నిలిచేందుకు అడ్డగోలుగా ప్రాపగండ చేస్తున్న బండి సంజయ్ పదేపదే ఈ వ్యాఖ్యలు చేస్తున్నారని మాజీ మంత్రి కేటీఆర్ ఫైర్ అయ్యారు. బండి సంజయ్ ఆరోపణలతో తన ప్రతిష్టకు భంగం కలిగిందని, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు-తో పాటు- ఆ తర్వాత మంత్రిగా తాను అనేక రంగాల్లో అద్భుతమైన సేవలు అందించానని చెప్పుకొచ్చారు. అయితే బండి సంజయ్ పదేపదే చేస్తున్న వ్యాఖ్యలతో తన క్లయింట్ కేటీఆర్ పరువుకి భంగం కలుగుతుందని నోటీసులో న్యాయవాదులు పేర్కొన్నారు. మీడియా సమావేశంలో బండి సంజయ్ చేసిన ఏ వ్యాఖ్యలకు కూడా ఎలాంటి సాక్ష్యాధారాలు లేవని, ఒక పార్లమెంటు-సభ్యుడుగా, కేంద్ర మంత్రిగా బాధ్యత కలిగిన పదవుల్లో ఉండి మరొక శాసనసభ్యుడుపైన అసత్య పూరిత అడ్డగోలు వ్యాఖ్యలు చేశారని లీగల్ నోటీ-సులో కేటీ-ఆర్ న్యాయవాదులు ప్రస్తావించారు. బండి సంజయ్ చేసిన ఆరోపణలకు ఎలాంటి ఆధారం లేదని, ఇవి కేవలం రాజకీయ ప్రయోజనాల కోసమే చేశారని నోటీ-సులో వెల్లడించారు. ఈ నేపథ్యంలో బండి సంజయ్ కేటీఆర్‌కు బేషరతుగా క్షమాపణ చెప్పాలని న్యాయవాదులు డిమాండ్ చేశారు. కేటీఆర్ అతని కుటుంబ సభ్యులపై భవిష్యత్తులో ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా ఎలాంటి దురుద్దేశపూర్వక వ్యాఖ్యలు చేయకుండా ఉండాలని నోటీ-సులో కోరారు. నోటీసులు అందిన ఏడు రోజుల్లోగా ఈ డిమాండ్లను పాటించని పక్షంలో, చట్టపరంగా సివిల్, క్రిమినల్ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ ఆరోపణలతో కలిగిన నష్టానికి బండి సంజయ్ బాధ్యత వహించాల్సి ఉంటుందని నోటీసులో కేటీఆర్ న్యాయవాదులు పేర్కొన్నారు.

# ఉచిత విద్యా,వైద్యానికి“ప్రజా పోరాటాలే శరణ్యం”





**-వినాశనకర విధానాలతో దూరమవుతున్న విద్యా, వైద్యం**
**-ఐఎఫ్డివై - ఎఐఎఫ్డిఎస్ రాష్ట్ర సదస్సులో ప్రొఫెసర్ వినాయక రెడ్డి,ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి**

**హన్మకొండ ప్రతినిధి, ఆగస్టు 12,తరంగాలు :** పాలకుల వినాశనకర విధానాలతో ప్రజల అభివృద్ధికి ఉచితంగా అందించాల్సిన విద్య,వైద్యం కార్పొరేట్ శక్తుల చేతుల్లో బందీగా మారి పేద మధ్యతరగతి ప్రజలకు అందని ద్రాక్షగా మారిందని తెలంగాణ రాష్ట్ర ప్రజాస్వామ్య వేదిక రాష్ట్ర కన్వీనర్ ప్రొఫెసర్ వినాయక రెడ్డి, ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి అన్నారు. మంగళవారం అమరజీవి కామ్రేడ్ మద్దికాయల ఓంకార్ శత జయంతి వార్షికోత్సవాల్లో భాగంగా విద్య, వైద్యం- ప్రభుత్వ రంగం అనే అంశంపై రాష్ట్ర సదస్సు ఎ ఐ ఎఫ్ డి వై - ఎ ఐ ఎఫ్ డి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కర్ర రాజిరెడ్డి పల్లె మురళి అధ్యక్షతన హనుమకొండ ప్రెస్ క్లబ్ లో జరిగింది. ఈ సందర్భంగా అమరజీవి కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ రాష్ట్ర సదస్సుకు ప్రొఫెసర్ వినాయక రెడ్డి, గాదగోని రవి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ సామాజిక అభివృద్ధి,ఆర్థిక అభివృద్ధి జరిగినప్పుడే దేశాభివృద్ధి జరుగుతుందని కానీ వాటికి మూల కారణమైన విద్య, వైద్యాన్ని వ్యాపారంగా మార్చి పేద మధ్యతరగతి ప్రజానీకానికి అందనంత దూరంలో ఉంచారని,ప్రభుత్వ రంగంలో కొనసాగాల్సిన విద్యా వైద్య రంగాలను నీరుగార్చి ప్రైవేటీకరణ పేరుతో పెట్టుబడుదారులకు కార్పొరేట్ శక్తులకు అప్పనంగాఅప్పగించి దోచుకునేందుకు పాలకవర్గాలు వీలు కల్పించాయని అన్నారు.1991లో తీసుకువచ్చిన నూతన ఆర్థిక విధానాల్లో భాగంగా ప్రైవేటీకరణ సరళీకరణ ప్రపంచీకరణ పేరుతో విచ్చలవిడిగా ప్రైవేట్ విద్యాసంస్థలు, ప్రైవేట్ ఆసుపత్రులకు అనుమతిలిచ్చి ఇష్టానుసారంగా దోచుకునేందుకు విధానా రూపకల్పన చేశారని ఈక్రమంలో ప్రభుత్వ విద్యాసంస్థలు,ఆస్పత్రులు పూర్తిగా నీరుగార్చే విధంగా బడ్జెట్ కేటాయింపులు తగ్గించి మౌలిక సదుపాయాలు కల్పించకుండా పరోక్షంగా ప్రైవేటు విద్యా, వైద్య వ్యవస్థలను ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. దీనిలో భాగంగా కష్టజీవులైన పేద మధ్యతరగతి ప్రజలకు విద్య, వైద్యం అందని ద్రాక్షగా మారిందని, కనీస మౌలిక సదుపాయాలు లేకపోయినా ప్రైవేటు విద్యాసంస్థలను ప్రైవేటు ఆసుపత్రులను పట్టించుకునే నాధుడే లేరని అన్ని వ్యాపారాల కంటే విద్యా, వైద్య వ్యాపారం కొన్ని వందల రెట్లు జరుగుతున్నదని,ప్రజల బలహీనతలను ఆసరా చేసుకుని విపరీతమైన ఫీజులను దండుకుంటున్న కనీస నిబంధనలను పాటించకపోయిన ప్రభుత్వ యంత్రాంగం పట్టించుకోకపోవడం సిగ్గుచేటు అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ విద్యా వైద్య రంగాలను బలోపేతం చేసే విధంగా బడ్జెట్లో కనీసం 10 శాతం నిధులను కేటాయించి పేద విద్యార్థులు చదువుకోవడానికి ప్రజల వైద్యానికి తగిన తోడ్పాటు అందించాలని డిమాండ్ చేశారు. అమరజీవి కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ శత జయంతి వార్షికోత్సవాల్లో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా విద్యా,వైద్య రంగాలను ప్రభుత్వమే నిర్వహించాలని డిమాండ్ చేస్తూ పాలకులపై ఒత్తిడి తెచ్చే విధంగా కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి యువజన సంఘాల రాష్ట్ర నిర్మాణ బాధ్యులు పెద్దారపు రమేష్,వస్కుల మట్టయ్య, రాష్ట్ర కార్యదర్శులు వనం సుధాకర్, గడ్డం నాగార్జున, బాలికల రాష్ట్ర కన్వీనర్ మాస్ సావిత్రి, వివిధ ప్రజా సంఘాల రాష్ట్ర నాయకులు గోనె కుమారస్వామి, ఎన్ రెడ్డి హంసారెడ్డి, కుంభ%శీ% సుకన్య, నర్ర ప్రతాప్,మంద రవి, కొత్తకొండ రాజమౌళి, తాండ్ర కళావతి, ఇస్లావత్ దశరథ్ నాయక్, పోతుగంటి కాశి, టీ.కుమార్, గడ్డం శ్రీకాంత్, సుల్తానా బేగం, పొలబోయిన రాజు, మార్త నాగరాజు, రజియా బేగం,ఐతమ్ నగేష్, మలోతు సాగర్.రామస్వామి తదితరులతోపాటు ఆయా సంఘాల రాష్ట్ర కమిటీ సభ్యులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేత్ర శరీరదాత రచయిత అని శెట్టి రజిత కి నివాళులు అర్పించిన పలు సంఘాల నేతలు



**వరంగల్ జిల్లా ప్రతినిధి,ఆగస్టు 12,(తరంగాలు)**



అనిశెట్టి రజిత తను జీవించినంత కాలం బంధుమిత్రులపై ప్రేమ అనురాగలను పంచి అనేక సామాజిక సేవా కార్యక్రమంలో పాలుపంచుకుని తన మరణ అనంతరం శరీర నేత్రదానం చేసిన స్త్రీ వాద ఉద్యమ గొంతుక రచయిత తెలంగాణ ఉద్యమకారురాలు రచయితల వేదిక జాతీయ అధ్యక్షురాలు మానవతా మూర్తి కీర్తిశేషులు అని శెట్టి రజిత కి నివాళులు అర్పిస్తూ తన అంతిమయాత్రలో పాల్గొన్న హేతువాద సంఘం అధ్యక్షురాలు రమాదేవి,డి బి యఫ్ రాష్ట్ర అధ్యక్షులు రౌతు రమేష్,భారతీయ బౌద్ధ మహాసభ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ బొమ్మల అంబేద్కర్ ప్రజా సంఘాల నాయకులు జిలకర శ్రీనివాస్,ప్రొఫెసర్ బన్న ఐలయ్య,ప్రొఫెసర్ సారంగపాణి,జె రాజు,అనేకమంది కవులు రచయితలు ఉద్యమకారురాలు పాల్గొని అంతిమయాత్రగా మెడికల్ కాలేజీ వరకు వెళ్లి అక్కడ తనకు నివాళులు అర్పించి ముక్తకంఠంతో అని చెట్టి రజిత జోహార్ జోహార్ అను నినాదాలు చేస్తూ మెడికల్ కాలేజీకి అప్పగించినారు.ఇట్టి కార్యక్రమంలో వందల మంది ఉద్యమకారులు,ప్రజాసంఘాల నాయకులు,కవులు, రచయితలు, మేధావులు పాల్గొన్నారు.

## ఢిల్లీ కానిస్టిట్యూషన్ క్లబ్ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకున్న ఎంపీ రవిచంద్ర



**న్యూఢిల్లీ, ఆగస్టు 12,తరంగాలు**




బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర కానిస్టిట్యూషన్ క్లబ్ పాలక మండలికి మంగళవారం జరిగిన ఎన్నికలలో పాల్గొని తన ఓటు వేశారు.దేశ రాజధాని న్యూఢిల్లీలో నెలకొన్న ఈ ప్రతిష్ఠాత్మక “కానిస్టిట్యూషన్ క్లబ్ ఆఫ్ ఇండియా”లో పార్లమెంట్ సభ్యులతో పాటు మాజీ ఎంపీలు కూడా సభ్యులుగా కొనసాగుతారు.ఈ క్లబ్ పాలక మండలిని ఎన్నుకునేందుకు గాను మంగళవారం నిర్వహించిన పోలింగ్ లో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీలు బడుగుల లింగయ్య యాదవ్,బాల్క సుమన్ తదితరులతో కలిసి పాల్గొని ఓటు హక్కు వినియోగించుకున్నారు.

# ఉద్యాన రైతులకు ట్రైనింగ్,పండ్ల మొక్కలు పంపిణీ





**-జె.వి.ఆర్ ఉద్యాన పరిశోధన స్థానం మల్యాల ఆధ్వర్యంలో ఐసిఏఆర్- ఐఐఎంఆర్ షెడ్యూల్డు కులాల ఉప ప్రణాళిక ఆర్థిక సౌజన్యంతో నిర్వాహణ**

**మహబూబాబాద్., ప్రతినిధి, ఆగస్టు.12, (తరంగాలు)** శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం లోని జె.వి.ఆర్. ఉద్యాన పరిశోధన స్థానం, మల్యాల ఆధ్వర్యంలో మంగళవారం మల్యాల లో షెడ్యూల్డ్ కులాల రైతులకు “షెడ్యూల్డ్ కులాల ఉప ప్రణాళిక ఆర్థిక సౌజన్యంతో” ఉద్యాన పంటల సాగుపై శిక్షణ కార్యక్రమం మరియు పండ్ల మొక్కల వితరణ కార్యక్రమం నిర్వహించారు. మొదటగా శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం వారు సూత్రీకరించిన “ మిరపలో నల్ల తామర పురుగుల సమగ్ర యాజమాన్యం” పై కర పత్రికను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ హార్టికల్చర్ యూనివర్సిటీ సెంట్రల్ తెలంగాణ జోన్ హెడ్ డాక్టర్ సుచిత్ర మాట్లాడుతూ ఉద్యాన పంటల ఆవశ్యకత, ప్రస్తుతం మార్కెట్లో ఉన్న డిమాండ్, భవిష్యత్తు వ్యాపార అవకాశాల గురించి, శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం చేస్తున్న పరిశోధనలు గురించి రైతులకు వివరించారు. రైతులకు మామిడి తోటల ఏర్పాటు సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఎరువుల యాజమాన్యం నీటి యాజమాన్యం గురించి వివరించారు. గౌరవ అతిథిగా హాజరైన జిల్లా వ్యవసాయ అధికారి విజయనిర్మల మాట్లాడుతూ రైతులు పంట మార్పిడి చేయాలని, ఎరువుల వాడకం తగ్గించి, సహజ వ్యవసాయాన్ని అవలంబించాల్సిన అవసరం ఉందని, క్రమం తప్పకుండా రైతు వేదికలలో ప్రసారం చేస్తున్న శాస్త్రవేత్తల సలహాలను పాటించి పంట దిగుబడులు పెంచుకోవాలని తెలియజేశారు. జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ అధికారి జినుగు మరియన్న మాట్లాడుతూ ఆయిల్ పామ్ పంట సాగు విధానం, ప్రభుత్వ సబ్సిడీ వివరాలు, కోకో సాగు అవకాశాలు, ఆయిల్ పామ్ పంట సాగుతో వచ్చే లాభాల గురించి రైతులకు అవగాహన కల్పించారు. రైతులు ఆయిల్ పామ్ సాగు కోసం ఇస్తున్న ప్రభుత్వ రాయితీలను వినియోగించుకోవాల్సిందిగా తెలియజేశారు. జేవిఆర్ ఉద్యాన పరిశోధన స్థానం శాస్త్రవేత్త మరియు అధిపతి కత్తుల నాగరాజు వర్షాకాలం సాగుకు అనువైన అధిక దిగుబడి నిచ్చే కూరగాయ రకాల గురించి వివరిస్తూ, రైతులు మిరప తోటల సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మేలైన యాజమాన్య పద్ధతులు గురించి రైతులకు వివరించారు. కె.వి. కే ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ కవిత ఉద్యాన పంటలలో పురుగుమందులను విచక్షణారహితంగా మోతాదుకు మించి వాడకూడదని అలా వాడితే పురుగులకు నిరోధక శక్తి పెరిగి, రైతులు పాటించే సస్యరక్షణ చర్యలకు అవి లొంగవని తద్వారా పంట నష్టం అధికమవుతుందని తెలిపారు. పురుగుమందులను పిచికారి చేసిన తర్వాత వెంటనే పంటకోత చేపట్టరాదని, దానివల్ల పంట ఉత్పత్తిలో పురుగుమందుల అవశేషాలు ఎక్కువగా ఉండి క్యాన్సర్ కి దారితీస్తుందని తెలిపారు. శాస్త్రవేత్త క్రాంతి కుమార్ ఉద్యాన పంటలలో ఎరువుల యాజమాన్యం, మట్టి పరీక్షల ఆవశ్యకత గురించి రైతులకు సూచనలు చేశారు. అదేవిధంగా పంట కోత అనంతరం పంట అవశేషాలను కాల్చకూడదని, భూసార%శీ% కాపాడుకోవాలని తెలియజేశారు. శాస్త్రవేత్త డాక్టర్ ప్రశాంత్ మాట్లాడుతూ మిరపను ఆశించే తెగుళ్లు కీటకాల సమగ్ర నివారణ గురించి రైతులకు వివరించారు. యూనివర్సిటీ సూత్రీకరించిన సమగ్ర యాజమాన్య పద్ధతులను అవలంబిస్తే మిరపలో చీడపీడలను సమర్ధవంతంగా అరికట్టవచ్చని తెలియజేశారు. కె వి కే శాస్త్రవేత్త సుహాసిని మాట్లాడుతూ మామిడి, ఆయిల్ ఫామ్ తోటలలో అంతర పంటలుగా కూరగాయలు సాగు చేసే విధానాన్ని కూలంకషంగా రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మేలైన యాజమాన్య పద్ధతులు పాటిస్తూ అధిక దిగుబడులను సాధించిన పలువురు రైతులను శాస్త్రవేత్తలు అధికారులు సన్మానించారు. కఈ శిక్షణ కార్యక్రమానికి హాజరైన రైతులందరికీ మామిడి మొక్కలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు, జిల్లా వ్యవసాయ మరియు ఉద్యాన అధికారులు, హెచ్.ఆర్.ఎస్. శాస్త్రవేత్తలు, కె.వి.కె శాస్త్రవేత్తలు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి నిత్యవసర సరుకులు పంపిణీ

**ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అందజేసిన ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి**




రాయపర్తి, ఆగస్టు 12,తరంగాలు : మృతుని కుటుంబ సభ్యులకు ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి నిత్యవసర సరుకులు అందజేసి అండగా నిలిచారు. రాయపర్తి మండలం కొండాపురం గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు బలగం బుచ్చయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు.మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బీఆర్ఎస్ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి,ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 కిలోల బియ్యం, ఆయిల్ క్యాన్ ను అందజేశారు.ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సహాయాన్ని వారి కుటుంబ సభ్యులకు అందించిన వారిలో రాయపర్తి మండల ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు లేతకుల మధుకర్ రెడ్డి, గజావెల్లి ప్రసాద్, మండల పార్టీ ముఖ్య నాయకులు సంకినేని ఎల్లస్వామి, ఉబ్బని సింహాద్రి, కోలా సంపత్, వినోద్,స్థానిక నాయకులు తెరల యాకయ్య, కేతం ఎల్లయ్య, ఎద్దు రమేష్,అవిరెళ్ల యాకయ్య, కనుకుట్ల సతీష్, సంతోష్, రాదారపు పుల్లయ్య, కొమురయ్య, ఉప్పలయ్య, నూనె సుమన్ తదితరులు ఉన్నారు.

# స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా పోలీసుల తనిఖీలు

**మహబూబాబాద్ ప్రతినిధి కేసముద్రం.,ఆగస్టు. 12, (తరంగాలు)** మహబూబాబాద్ జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ సుధీర్ రామ్నాథ్ కేకన్ ఆదేశాల మేరకు కేసముద్రం పోలీస్ స్టేషన్ పరిధిలో కేసముద్రం పట్టణం మరియు ఇంటి కన్నె లోని రద్దీ గల ప్రదేశాలైన రైల్వే స్టేషన్,బస్ స్టేషన్ మరియు వ్యవసాయ మార్కెట్ కేసముద్రం ప్రాంతాలలో స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా కేసముద్రం ఎస్సై మురళీధర్ రాజ్ ముందస్తు తనిఖీలు నిర్వహించారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజలు ఎక్కువగా తిరిగే ప్రాంతాలలో,



రద్దీ ప్రదేశాలలో తనిఖీలు చేపట్టారు.ఈ తనిఖీల్లో బాంబు స్క్వాడ్ బృందం,స్పెషల్ పార్టీ మరియు



కేసముద్రం పి ఎస్ ఐ నరేష్ మరియు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# కలెక్టర్లు,ఉన్నతాధికారులతో సీఎం రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్

**హాజరైన రాష్ట్ర మంత్రులు శ్రీధర్ బాబు, కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ జితేందర్, ఉన్నతాధికారులు.**

**వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరైన మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్,**





**మహబూబాబాద్., ప్రతినిధి, ఆగస్టు. 12., ( తరంగాలు)**
రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాల నేపథ్యంలో ముందస్తు చర్యలపై దిశానిర్దేశం చేస్తున్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా (ఇన్చార్జి) కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో, ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.అనిల్ కుమార్, రెవెన్యూ డివిజనల్ అధికారులు తొర్రూరు,మహబూబాబాద్ గణేష్, కృష్ణవేణి, జడ్పీ సీఈవో పురుషోత్తం, జిల్లా వ్యవసాయ శాఖ అధికారినీ విజయ నిర్మల, డిపిఓ హరిప్రసాద్, ఈఈ పీఆర్ విద్యాసాగర్, ఈఈ ఆర్ అండ్ బి భీమ్లా నాయక్, ఈఈ ఐబీ, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, అన్ని జిల్లా విభాగాల అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో నిబంధనలు పాటించాలి

**- ఎంపీడీవో మాలోతు శంకర్ నాయక్**



**పర్వతగిరి, (ఆగస్టు) తరంగాలు:**
ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో తప్పనిసరిగా నిబంధనలు పాటించాలని గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ ఎంపీడీవో మాలోతు శంకర్ నాయక్ అన్నారు. మండల కేంద్రంలో లబ్ధిదారులు చేపట్టిన ఇళ్ల నిర్మాణాలను మంగళవారం పరిశీలించి, నిబంధనల మేరకు త్వరగా పూర్తిచేయాలని,400 నుండి 600 చదరపు అడుగుల వరకు ఉండేలా ఇళ్లు నిర్మించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రఘు,కారోబార్ మేడిశెట్టి కరుణాకర్,బొట్ల మహేంద్ర తదితరులు పాల్గొన్నారు.
సంతోషం వ్యక్తం చేస్తున్న లబ్ధిదారులు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం మండల వ్యాప్తంగా జోరుగా సాగుతున్నది. ఈ పథకంలో భాగంగా లబ్ధిదారులకు ఐదు లక్షల రూపాయలను దశలవారీగా ప్రభుత్వం ఇవ్వనున్నది. ఈ క్రమంలో మొదటి దశ బేస్మెంట్ లెవెల్ వరకు పూర్తయిన లబ్ధిదారులకు ఒక లక్ష రూపాయలు వారి యొక్క బ్యాంక్ అకౌంట్ కి నేరుగా జమ చేస్తున్నారు. కొంతమంది లబ్ధిదారుల యొక్క బ్యాంక్ అకౌంటుకు ఆధార్ జత కాకపోవడం వల్ల వారికి డబ్బులు జమ కావడం లేదు. డబ్బులు జమ అయిన లబ్ధిదారులు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు.

# వరిపొలాలు పరిశీలించిన జిల్లా వ్యవసాయాధికారిణి..




**పాలేరు ఆర్సీ12, ఆగస్టు ( తరంగాలు) :**
కూసుమంచి మండలంలో గత రాత్రి కురిసిన భారీ వర్షానికి ముంపునకు గురైన వరి పొలాలను జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని నేలపట్ల, తురకగూడెం, కూసుమంచి, నర్సింహులగూడెం, జీళ్లచెరువు గ్రామాలలో వర్షానికి దెబ్బతిన్న, నీటి ముంపునకు గురైన వరి పొలాలను సందర్శించి రైతులతో మాట్లాడి పంట వివరాలను తెలుసుకున్నారు. మండలంలో సుమారుగా 600 నుండి 700 ఎకరాల్లో వరి, ప్రత్తి ముంపునకు గురైనట్టు ప్రాథమిక అంచనా వేసామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిణి రామడుగు వాణి, ఏఈఓ రవీందర్, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# మానసిక వికలాంగుల భద్రత కోసం ఐరిస్ టెక్నాలజీ అమలు చేయాలి

- **-పార్లమెంట్ లో ప్రశ్నించిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య**
- **-ప్రతిపాదనను తిరస్కరించిన కేంద్రం ప్రభుత్వం**
- **-నిరాశ వ్యక్తం చేసిన వరంగల్ ఎంపీ**
- **-ఎంతోమంది మానసిక వికలాంగుల భద్రతకు ఉపయోగపడే ఐరిస్ కెమెరా టెక్నాలజీని అమలు చేయాలి**
- **-కేంద్రం తన నిర్ణయాన్ని పునరాలోచించాలి**
- **-వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య**

**న్యూఢిల్లీ, ఆగస్టు 12,తరంగాలు :**
మానసిక వికలాంగుల భద్రత కోసం ఐరిస్ కెమెరా టెక్నాలజీని అమలు చేయాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య మంగళవారం పార్లమెంట్ లో ప్రశ్నించారు. వరంగల్ వంటి గ్రామీణ ప్రాంతాల్లో మానసిక వికలాంగుల గుర్తింపు, భద్రత కోసం ఐరిస్ ఆధారిత బయోమెట్రిక్ సిస్టమ్ ప్రయోజనాలపై, పైలట్ ప్రాజెక్టులు, నిధుల కేటాయింపు అవకాశాలపై ఎంపీ డాక్టర్ కడియం కావ్య కేంద్ర ప్రభుత్వాన్ని వివరణ కోరారు.దీనికి సమాధానంగా కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత శాఖ సహాయ మంత్రి బిఎల్ వర్మ , ఈ టెక్నాలజీ అమలు చేయాలన్న ప్రతిపాదన ప్రస్తుతం మంత్రిత్వ శాఖ పరిశీలనలో లేదని తెలిపారు.ఈ సమాధానంపై డాక్టర్ కావ్య తీవ్ర నిరాశ వ్యక్తంచేశారు. ప్రధానంగా గ్రామీణ ప్రాంతాల్లో ఐరిస్ టెక్నాలజీ వలన మానసిక వికలాంగుల భద్రతలో విప్లవాత్మక మార్పులు తీసుకురావచ్చు అన్నారు. కేంద్ర ప్రభుత్వం కనీసం పైలట్ ప్రాజెక్టులు కూడా పరిశీలించకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. మానసిక వికలాంగుల సంక్షేమం పట్ల కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దన్నారు.కేంద్ర ప్రభుత్వం తన నిర్ణయాన్ని పునరాలోచించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. రాబోయే పార్లమెంట్ సమావేశాల్లో ఎంపీ డాక్టర్ కడియం కావ్య ఐరిస్ కెమెరా టెక్నాలజీ పై సమగ్ర ప్రతిపాదనను సమర్పించనున్నట్లు తెలిపారు. అలాగే రాష్ట్ర అధికారులతో కలిసి ఈ టెక్నాలజీ అమలుకు కృషి చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా ఎంపీ కోరారు.



# పెన్షన్ విద్రోహ దినాన్ని విజయవంతం చేయండి

**పీఆర్టీయు టీఎస్ జిల్లా అధ్యక్షులు మిర్యాల సతీష్ రెడ్డి**



**మహబూబాబాద్ ప్రతినిధి, కేసముద్రం., ఆగస్టు. 12, (తరంగాలు)**
పీఆర్టీయు టీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించ నున్న పెన్షన్ విద్రోహ దినాన్ని విజయవంతం చేయాలని పీఆర్టీయు టీఎస్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు మిర్యాల సతీష్ రెడ్డి,పిలుపునిచ్చారు.పీఆర్టీయు టీఎస్ కేసముద్రం మండల అధ్యక్షులు గోపాల శ్రీధర్,ప్రధాన కార్యదర్శి బీరం జనార్దన్ రెడ్డి నేతృత్వం లో మంగళవారం మండలంలోని జడ్పీహెచ్ఎస్,ఎంపీపీ ఎస్ కల్వల, కల్వల మోడల్ స్కూల్,జడ్.పి.హెచ్.ఎస్, ఎంపీపీ ఎస్ తాళ్లపూస పల్లి, జడ్.పి.హెచ్.ఎస్ కేసముద్రం స్టేషన్,జడ్.పి.హెచ్.ఎస్,ఎంపీపీ ఎస్ పెనుగొండ నందు నిర్వహించిన సంఘ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి సంఘం జిల్లా అధ్యక్షులు మిర్యాల సతీష్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా సతీష్ రెడ్డి మాట్లాడుతూ... మన రాష్ట్ర నాయకత్వం, ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి పిలుపుమేరకు సిపిఎస్ రద్దుచేసి ఓపిఎస్ సాధించడానికై సెప్టెంబర్ 1వ తేదీన హైదరాబాదు లోని ఇందిరా పార్కు వద్ద జరిగే పెన్షన్ విద్రోహ దినోత్సవాన్ని విజయవంతం చేయడానికి ఉపాధ్యాయ లోకం తరలిరావాలనిపిలుపునిచ్చారు.ఉపాధ్యాయ సంక్షేమం కోసం పిఆర్టియు టిఎస్ సంఘం అహర్నిశలు కృషి చేస్తుందని, ప్రస్తుతం ఉపాధ్యాయులకు పిజిహెచ్ఎం, ఎస్ఏ, పీఎస్ హెచ్ఎం ప్రమోషన్లు ఇప్పించే విధంగా పీఆర్టీయు టీఎస్ కృషి చేసిందని, గతంలో 30 శాతం పీఆర్సీ వచ్చేలా పీఆర్టీయు టీఎస్ రాష్ట్ర నాయకత్వం కృషి చేసిందని, ప్రస్తుతం ప్రభుత్వం ద్వారా మెరుగైన పీఆర్సీ వచ్చేలా, పెండింగ్ డిఏ లు మంజూరు అయ్యేలా కృషి చేస్తుందని సంఘం జిల్లా అధ్యక్షులు మిర్యాల సతీష్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా సంఘం కేసముద్రం మండల శాఖ అధ్యక్షులు గోపాల శ్రీధర్ మాట్లాడుతూ... పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించేలా రాష్ట్ర నాయకత్వం కృషి చేస్తుందనితెలిపారు.టీజీఎంఎస్ అధ్యాపకుల ప్రధాన సమస్యలైన 010 పద్దు ద్వారా వేతనాల మంజూరు, సిపిఎస్ మ్యాచింగ్ గ్రాంట్ పెండింగ్స్, ఆరోగ్య భద్రత కు సంబంధించిన సమస్యలని మన ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ద్వారా సాధించుకునేలా జిల్లా, రాష్ట్ర శాఖ పక్షాన కృషి చేస్తున్నట్లు సంఘం మండల అధ్యక్షులు గోపాల శ్రీధర్ తెలిపారు. సంఘం మండల ప్రధాన కార్యదర్శి బీరం జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ...ఉపాధ్యాయుల సంక్షేమమే పీఆర్టీయు టీఎస్ ధ్యేయం అన్నారు. మండలంలో సంఘ సభ్యత్వ నమోదు అధిక సంఖ్యలో చేసి జిల్లాలో అగ్రగామిగా నిలవాలని అన్నారు. సెప్టెంబర్ 1వ తేదీన నిర్వహించనున్న పెన్షన్ విద్రోహ దినానికి ఉపాధ్యాయ మిత్రులు భారీ సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని సంఘం మండల ప్రధాన కార్యదర్శి బీరం జనార్దన్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల అసోసియేట్ అధ్యక్షులు హరికృష్ణ, సీనియర్ సభ్యులు లక్ష్మణమూర్తి, జెల్ల రాజు,కె.రాజు, పిఆర్ఏఎస్ఈ టి వర్కింగ్ ప్రెసిడెంట్ కపిల్ రెడ్డి,ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నాణ్యతలేని కల్తీ విత్తనాలు ఎరువులను విక్రయిస్తే కఠిన చర్యలు







**-జిల్లా (ఇన్చార్జి) కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో**

**ఆగస్టు. 12, (తరంగాలు) కేసముద్రం, (మహబూబాబాద్)**
నాణ్యతలేనికల్తీ విత్తనాలు,ఎరువులను విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని,వైద్య సిబ్బంది నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు (ఇన్చార్జి) కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో.మంగళవారం జిల్లా (ఇన్చార్జి) కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో జిల్లాలోని కేసముద్రం మండల కేంద్రంలో విస్తృతంగా పర్యటించారు.రైతులకు నాణ్యత లేని కల్తీ విత్తనాలు, ఎరువులు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మండల కేంద్రంలోని ఓలం బస్వరాజం ఎరువుల షాపులో ఆయన ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.ఎరువుల స్టాక్ వివరాల రిజిస్టర్ ను,ఆన్లైన్ ద్వారా కేటాయించిన స్టాక్ వివరాలు,ఎరువుల తేదీ తదితర అంశాలను ఆయన స్వయంగా పరిశీలించారు .ప్రస్తుత సీజన్కు అనుగుణంగా రైతులకు ఎరువులు విత్తనాలు అందించాలని కృత్రిమ కొరత సృష్టించకూడదని ఆయన సంబంధిత డీలర్లు ఆదేశించారు.ఆన్లైన్ ద్వారా మాత్రమే రైతుల వివరాలు సేకరించి ఎరువులను విత్తనాలను విక్రయించాలన్ని విక్రయించిన ఎరువులకు సంబంధించి కచ్చితంగా బిల్లులు ఇవ్వాలని ఆయన సూచించారు. షాపు ముందు ఎరువుల స్టాక్ వివరాల బోర్డులు ఏర్పాటుచేయాలనిసూచించారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని, ప్రస్తుతం వానకాలం సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలని క్షేత్రస్థాయిలో సంబంధిత వైద్య సిబ్బంది ఆరోగ్య సేవలు అందించాలని,పంచాయతీ కార్యదర్శులు, మున్సిపల్ సిబ్బంది సమన్వయం తో కలిసి పని చేయాలని, సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని, మాత శిశు మరణాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని, కేంద్రంలో తగినన్ని మందులుసిద్ధంగా ఉంచుకోవాలని, ప్రజలకు సీజనల్ అనుగుణంగా అందించే వైద్య కార్యక్రమాలను షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలని సూచించారు.కేసముద్రం మున్సిపల్ పరిధిలో పెండింగ్లో ఉన్న అభివృద్ధి పనులను వెంటనే పూర్తి చేయాలని,డంపింగ్ యార్డ్, అంతర్గత పనులు పూర్తి చేయాలని సూచించారు. పట్టణ అభివృద్ధికి ప్రతి ఒక్కరి సహాయం తీసుకుని ముందుకు సాగాలని ఆయన సంబంధిత అధికారులకు సూచించారు. ఈకార్యక్రమంలో కేసముద్రం తాహసిల్దార్ వివేక్, ఎస్సై మురళీధర్ రాజ్,మండల వ్యవసాయ అధికారి కేసముద్రం బి వెంకన్న ,ఎంపీ ఓ.హరి ప్రసాద్ , వ్యవసాయ విస్తరణ అధికారి కె.రవివర్మ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రానున్న మూడు రోజుల్లో

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

-అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దు
-ఎప్పటికప్పుడు స్థానిక పోలీసులతో సంప్రదింపులో ఉండాలి
-తక్కువ ఎత్తులో ఉన్న ప్రాంతాలు లేదా కాజ్‌వేలను దాటకూడదు
-మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుదీర్ రాంనాథ్ కేకాన్ ఐపిఎస్
-అత్యవసరమైతే డయల్ 100 నకు ఫోన్ చేసి పోలీస్ వారి సేవలు పొందండి.



**మహబూబాబాద్., ప్రతినిధి, ఆగస్టు.12., (తరంగాలు)**
ఎడతెరిపి లేకుండా విస్తారంగా కురుస్తున్న వర్షాల వలన జిల్లాలోనినదులు,వాగులు,వంకలు,చెరువులు పొంగి ఉధృతంగా ప్రవహిస్తూ రోడ్లపైకి నీరు చేరే అవకాశం ఉన్నది. కావున కాలి నడకన మరియువాహనాలతో ప్రజలు రోడ్లు దాటేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపిఎస్ సూచించారు. సెల్ఫీల కోసం ఉధృతంగా ప్రవహిస్తున్న ప్రదేశాలకు వెళ్లిప్రమాదాలకు గురికావద్దని తెలిపారు. నదులు,వాగులు,వంకల వద్దకు జాలర్లు,ప్రజలు చేపల వేటకు వెళ్ళకూడదని సూచించారు .పశువులను కాయడానికి నదులు ,వాగులు, వంకల పరిసరప్రాంతాల దగ్గరకు వెళ్లకూడదని సూచించారు. సాధ్యమైనంత వరకు అత్యవసర సమయాల్లో తప్ప మిగిలిన సమయాలలో బయటకు రాకుండా ఉండడానిక ి ప్రయత్నించ వలసిందిగా సూచించారు. జిల్లా పోలీసు యంత్రాంగం ఇతర శాఖలతో కలిసి ఇప్పటికే వర్షాల కారణంగా ప్రమాదకరంగా మారుతున్న రహదారులు మరియు చెరువులు,వాగులు,నదుల వద్ద ఎలాంటి ప్రమాదాలు జరగకుండా పటిష్టమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలియజేసారు.వరదల్లో చిక్కుకుని ఆపదలో ఉన్న వారిని రక్షించడానికి జిల్లా పోలీస్ శాఖ తరపున 24ఐ7 అందుబాటులో ఉండే విధంగా డిడిఆర్ఎఫ్ బృందాలను సిద్ధంగా ఉంచడం జరిగిందని తెలిపారు .ప్రజలు ఎవరైనా విపత్కర పరిస్థితులను ఎదుర్కొంటున్నట్లయితే వెంటనే డయల్ 100 కి ఫోన్ చేసి సమాచారం అందించి పోలీసు వారి సేవలనుపొందాలనికోరారు.ప్రమాదాలు వాటిల్లకుండా పోలీసు వారు చేపట్టే చర్యలకు ప్రజలు సహకరించాలని ఈ సందర్భంగా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

# రాహుల్ గాంధీ అరెస్ట్ ప్రజాస్వామ్య ఖునికి నిదర్శనం

-రాహుల్ గాంధీ ప్రజాస్వామ్య రక్షకుడు
-పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి



**పరకాల టౌన్, ఆగస్టు 12,తరంగాలు :**
రాహుల్ గాంధీని అరెస్ట్ చేయడం ప్రజాస్వామ్య ఖునికి నిదర్శనం అని పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి అన్నారు. ఓటు చోరీ పై ఇండియా కూటమి,రాహుల్ గాంధీని, మల్లిఖార్జున ఖర్గే, ప్రియాంక, కాంగ్రెస్ నాయకులు, ఇండియా కూటమి నాయకులను అరెస్టును ఆయన తీవ్రంగా ఖండించారు. కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ అవలంబిస్తున్న ప్రజాస్వామ్యం పరిరక్షణకు వ్యతిరేకంగా నరేంద్ర మోడీ వ్యవహారాన్ని ఖండిస్తూ కేంద్రంలో నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తుందన్నారు. ఈ సందర్భంగా పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి మాట్లాడుతూ గత పార్లమెంట్ ఎన్నికలలో అదేవిధంగా ఆయా రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలలో నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం మరియు ఈసీ కుమ్మక్కై దొంగ ఓట్లు సృష్టించి ఆయా రాష్ట్రాలను మరియు కేంద్రంలోని ఆయా రాష్ట్రాలలో అధికారంలోకి రావడానికి దొంగ ఓట్లే కారణం అని,రాహుల్ గాంధీ ఆరు నెలల నుండి దేశంలో ఉన్న అన్ని రాష్ట్రాలలో తిరిగి ప్రజావాదానికి ఎగ్జిట్ పోల్స్ కు ఏమాత్రం పొంతన లేకుండా వచ్చిన ఎలక్షన్ రిజల్ట్ ను చూసి ఈసీ దగ్గర ఓటర్ లిస్టు తీసుకుని దేశంలో కొన్ని ప్రాంతాల సెలక్ట్ చేసుకుని సర్వే చేశారు. నలుగురు ఉన్న ఇంట్లో 40 ఓట్లు,50 ఓట్లు దొంగ ఓట్లు సృష్టించి ఆ యొక్క ఇంటి నెంబర్లకు సైతం సున్నాగా చూపించి దొంగ ఓట్లతో బీజేపీ పాలిత రాష్ట్రాలు అదేవిధంగా కేంద్రంలో అధికారం చేజిక్కించుకోవడానికి ఖండిస్తూ రాహుల్ గాంధీ బీజేపీని మరియు ఈసీని ప్రశ్నించగా తమ తమ రాష్ట్రాల్లో ఉన్నటువంటి వెబ్సైట్లను బందు చేసి, ప్రజలకు ఎలాంటి సమాచారం తెలియకుండా ఎదురు దాడిగా రాహుల్ గాంధీ ని ప్రమాణం చేస్తావా అని కేంద్రం బిజెపి ఈసీ అనడం వెబ్సైట్లను బంద్ చేయడం ప్రజాస్వామ్య ఉల్లంఘన నిదర్శనం అన్నారు.దీన్ని ప్రశ్నించిన రాహుల్ గాంధీని,తన తోటి నాయకులను ప్రజాస్వామ్యంగా పని చేయాలనీ కోరితే అరెస్ట్ చేస్తారా అని మోడీ బిజెపి ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ మండల కేంద్రంలో మోడీ కి వ్యతిరేకంగా నినాదాలతో కూడిన ర్యాలీ తీసి మోడీ దిష్టి మోడీ దిష్టిబొమ్మలు తగల పెట్టడం జరిగింది. రాహుల్ గాంధీ తీసుకున్నటువంటి మంచి కార్యక్రమం ప్రజాస్వామ్యాన్ని బతికించడానికి అని, ప్రజలంతా విశ్వసిస్తూ ప్రజలంతా రాహుల్ గాంధీ వెంటే ఉన్నారని ఆయన అన్నారు.

## రహదారిని ధ్వంసం చేసి ఆక్రమించుకొని విక్రయించిన వ్యక్తిపై తాహసిల్దారుకు ఫిర్యాదు.





**పాలేరం ఆర్సీ,12ఆగస్టు ( తరంగాలు)**
గత 24 సంవత్సరాలుగా వ్యవసాయ భూమిని నమ్ముకొని ఆ భూమిలో పంటలను సాగు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్న నిరుపేద గిరిజన రైతుపై, ఓ భూస్వామి దౌర్జన్యంగా బెదిరిస్తూ వ్యవసాయ భూమి రహదారిని ఆక్రమించుకొని వేరే వ్యక్తికి విక్రయించిన సంఘటన చోటుచేసుకుంది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని గోల్ తండా గ్రామానికి చెందిన బానోత్ ప్రసాద్ పాతర్లపాడు రెవెన్యూ పరిధిలోని సర్వేనెంబర్ 305/అ1 లో రెండు ఎకరాల భూమిని గత 24 సంవత్సరాల క్రితం చంద్రు తండా కు చెందిన ఓ రైతు వద్ద కొనుగోలు చేశాను. అప్పటినుండి ఆ భూమిని వివిధ పంటలు సాగు చేసి జీవనం సాగిస్తున్నాను. ఇట్టి క్రమంలో నా పక్క గెట్ అయినా జల్లేపల్లి గ్రామానికి చెందిన పోట్ల బిక్షమయ్య మా వ్యవసాయ పొలానికి వెళ్లే రహదారిని మా పక్క గేటు లో కొంత ప్రభుత్వ నీరు ప్రహవించే కాలువ ప్రభుత్వ భూమి అయినా గుట్టను ఆక్రమించుకొని, సదును చేసి జల్లేపల్లి గ్రామానికి చెందిన వారికి విక్రయించినట్లు సమాచారం. ఇటీవల వ్యవసాయ భూమిలో మోటార్ పైపులను అమర్చుగా వాటిని సైతం ధ్వంసం చేసినాడు. అతనిపై చర్యలు తీసుకోవాలని ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన అధికారులు పట్టించుకోలేదని మంగళవారం స్థానిక తాహసిల్దార్ కార్యాలయంలో ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదును పరిశీలించిన తాహసిల్దార్ లూథర్ విల్సన్ అతి త్వరలో భూమిని సందర్శించి తగు చర్యలు తీసుకుంటానని ఆయన తెలిపినట్లు బాధితులు వివరించారు.

## సీఎం సహాయని చెక్కులు పంపిణీ

మండల అధ్యక్షుడు సిద్దన రమేష్



**చెన్నారావుపేట ఆగస్టు 12 (తరంగాలు)**
అమీనాబాద్ గ్రామంలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ్ రెడ్డి ఆదేశానుసారం 38 వేల రూపాయలు విలువ చేసే చెక్కులు నేరుగ లబ్ధిదారులకు చెన్నారావుపేట కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అమీనాబాద్ మాజీ సర్పంచ్ సిద్ధన రమేష్ పంపిణీ చేశారు.?లబ్ధిదారుల ?ఊరుగొండ కుమారస్వామి18వేలు సింగరబోయిన. రమ. 20 వేలు ?అనారోగ్య కారణాలతో హాస్పిటల్లో చికిత్స పొంది ఆర్థిక ఇబ్బందులతో ఉన్న సమయంలో ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్న సందర్భంలో వాటిని ముఖ్యమంత్రి సహాయనిధి కార్యాలయం నుండి పెద్ద మనసుతో అనారోగ్యంతో బాధపడిన కుటుంబాలను ఆదుకోవాలనే ఉద్దేశంతో చెక్కులను మంగళవారం పంపిణీ చేసారు.
ఈకార్యక్రమంలో యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బండి హరీష్,నర్సంపేట మార్కెట్ కమిటీ డైరెక్టర్ చీర అశోక్,మాజీ వార్డు సభ్యులు మురాహరి శంకర్,మొగులోజు దామోదర్, ఊరుగొండ వెంకన్న,మిల్కూరి దామోదర్ రెడ్డి,గుండెబోయిన రమేష్, సింగరబోయిన రాజు, బండి దిలీప్,అమ్మ ఆయిలుమల్లు, మేకల కుమారస్వామి, సింగరబోయిన కుమారస్వామి, మంద శ్రావణ్, ఊరుగొండ సంపత్,షేక్ ఇమామ్,అర్ష మహేందర్, బేతి విష్ణు,బేతి అశోక్, సముద్రాల మల్లయ్య, అమ్మ స్వామి,నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పాలేరు అలుగు దగ్గర సెల్ఫీలు నిషేధం..

- అతిక్రమించిన వారిపై చట్టరీత్యా చర్యలు
- కూసుమంచి పోలీస్ శాఖ హెచ్చరిక



**పాలేరు ఆర్సీ, 12ఆగస్టు ( తరంగాలు) :**
పాలేరు జలాశయం వద్ద సెల్ఫీలు నిషేధించబడినాయని కూసుమంచి ఎస్సై నాగరాజు తెలిపారు. సోమవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం చేరుకోవడంతో ఔత్సాహికులు, ఆకతాయిల సెల్ఫీల సందడి ఊపందుకుందని, ఈ సందడిలో అనుకోని ప్రమాదాలకు అవకాశం ఉన్నందున ప్రయాణికుల, సందర్శకుల ప్రాణాలకు ముప్పువాటిల్లకుండా పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశాల ప్రకారం ఆంక్షలు విధించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం నీటిపారుదల శాఖ అధికారులు, ఖమ్మంరూరల్ ఏసీపీ తిరుపతిరెడ్డి, కూసుమంచి సీఐ సంజీవ్, ఎస్సై నాగరాజులు పాలేరు జలాశయాన్ని సందర్శించి, పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కూసుమంచి మండలంలోని పాలేరు జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం దాటి పోవడంతో 24 ఆటోమేటిక్ గేట్లు తెరుచుకొని అలుగు పారుతుంది. దృశ్యాలను అక్కడికి వచ్చిన కొందరు సెల్ఫీలు దిగుతున్నారు. సెల్ఫీల దిగుతూ తమ ప్రాణాలు పోగొట్టుకోవద్దని పాలేరు జలాశయం అలుగు ప్రాంతం అలుగు పారే ప్రాంతాల్లో ప్రమాదకర స్థలాలలో సెల్ఫీలు నిషేధించడం జరిగిందని, అతిక్రమించినచో చట్టరీత్యా చర్య తీసుకోవడం జరుగుతుందిన వారు హెచ్చరించారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**పర్వతగిరి, ఆగస్టు 12(తరంగాలు):**
భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్ నాయక్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో సమావేశం ఏర్పాటు చేసి ప్రజలకు తగు జాగ్రత్తలు సూచించడం జరిగింది. ఈ సమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు మాట్లాడుతూ.. వాతావరణ శాఖ సూచనల ప్రకారం రాబోవు మూడు రోజులు భారీ నుండి అతి భారీ వర్షాలు ఉంటాయని, ప్రజలు జాగ్రత్తగా ఉండాలని అన్నారు. పాత కరెంటు స్తంభాలు, పాత ఇండ్లు, భారీ చెట్ల వద్ద ఉండకూడదని, మన వర్ధన్నపేట శాసనసభ్యుడు కేఆర్ నాగరాజు టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా అన్ని గ్రామాల ప్రజలు టోల్ ఫ్రీ నెంబర్ కి సమాచారం అందచేసి సహాయం అందుకోవచ్చని అన్నారు. అత్యవసరం ఉంటే తప్ప బయటకి ఎవరు వెళ్లొద్దని మండల ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మండలంలో అన్ని గ్రామాల్లో పోలీస్ యంత్రాంగం,రెవెన్యూ యంత్రాంగం,విద్యుత్ శాఖ, పంచాయతీ శాఖ అధికారులు ఎప్పటికప్పుడు సమన్వయంతో పనిచేస్తున్నారని,ప్రజలకు కావాల్సిన అవసరాలు అందే విధంగా మా ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని,ఆయా గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నాయకులు ఆపదలలో ఉన్న వారిని ఆదుకోవాలని శ్రీనివాస్ నాయక్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పర్వతగిరి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కూసం రాంచందర్, సీనియర్ నాయకులు కంటెం సుధాకర్,బూత్ కన్వీనర్ రావుల రాజు, నారాయణపురం గ్రామ పార్టీ ఉపాధ్యక్షుడు అశోక్, ఏ బి తండా సీనియర్ నాయకుడు మాలోత్ శ్రీనివాస్, కల్లెడ గ్రామ కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు జిల్లా కుమార్, బాల్య రాజు,నరేష్ మరియు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య



**వరంగల్ ప్రతినిధి, ఆగస్టు 12,తరంగాలు :**
భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు స్వీయ రక్షణ పాటిస్తూ అప్రమత్తంగా ఉండాలని , ముంపు ప్రాంతాల్లో ఉండే ప్రజలు వెంటనే దగ్గరలోని సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య తెలిపారు. గత కొన్ని రోజులుగా వరంగల్, హన్మకొండ, జయశంకర్ భూపాపల్లి జిల్లాలలో భారీ వర్షాలు కురుస్తున్నందున ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని కోరారు. రానున్న రెండు మూడు రోజుల్లో భారీ వర్షాలు ఉన్నాయన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో మరింత అప్రమత్తంగా ఉండాలని ఎంపీ సూచించారు.ప్రధానంగా వర్షం సమయంలో చెట్ల కింద, పాడైన భవనాలు కింద, శిధిలావస్థలో ఉన్న భవనాల్లో ఉండరాదన్నారు. అలాగే వ్యవసాయ పనులకు వెళ్లే రైతులు కరెంటు వినియోగంలో జాగ్రత్తలు తీసుకోవాలని కరెంటు స్థంభాలు, ట్రాన్సాపార్మర్స్, ముట్టుకోరాదని కోరారు. ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు, కాలువలు, నదులు, రిజర్వాయర్లు, చెరువుల వద్ద కు వెళ్ళరాదన్నారు. నది, నీటి వాగుల్లోకి చేపల వేటకు వెళ్లవద్దని హెచ్చరించారు. ప్రజలు అత్యవసర సమయాల్లో మాత్రమే బయటకు వెళ్లాలని సూచించారు.ప్రజలు అత్యవసర పరిస్థితుల్లో కంట్రోల్ రూమ్ నంబర్లకు లేదా స్థానిక అధికారులకు సమాచారం అందించవలసిందిగా ఎంపీ విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ విభాగాలు, రక్షణ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# బాధిత కుటుంబాలకు అండగా పరుపాటి శ్రీనివాస్ రెడ్డి





**రాయపర్తి, ఆగస్టు 12,తరంగాలు :** బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేసి ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి మానవత్వాన్ని చాటుకున్నారు.రాయపర్తి మండలం పనీష్ తండా గ్రామంలో నిరుపేద కుటుంబనికి చెందిన కొర్ర మోహన్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు.అదేవిధంగా రాయపర్తి మండలం కేశవపురం గ్రామానికి చెందిన చిరుముల ఎల్లమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాధిత కుటుంబ సభ్యులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. మంగళవారం మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి, ఒక్కొక కుటుంబానికి 50 కిలోల బియ్యం, ఒక నూనె క్యాన్ ను బీఆర్ఎస్ నాయకులు అందజేశారు.ఈ సహాయాన్ని వారి కుటుంబ సభ్యులకు అందించిన వారిలో రాయపర్తి మండల ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ప్రతినిధిలు లేతకుల మధుకర్ రెడ్డి, గజావెల్లి ప్రసాద్, మండల పార్టీ ముఖ్య నాయకులు సంకినేని ఎల్లస్వామి, ఉబ్బని సింహాద్రి, కోలా సంపత్, వినోద్,స్థానిక నాయకులు అయిన మాజీ సర్పంచ్ భూక్య బాద్రు నాయక్, స్థానిక నాయకులు, తదితరులు ఉన్నారు.

# ప్రజలందరూ ఆ ప్రమంతంగా ఉండాలి

**వరంగల్ సీపీ సన్ ప్రీత్ సింగ్**



**వరంగల్ ప్రతినిధి, ఆగస్టు 12,తరంగాలు :** రానున్న 72 గంటల్లో భారీ స్థాయిలో వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించారు. కావున వరంగల్ కమిషనర్ పరిధిలోని ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ప్రజలకు సూచించారు. ముఖ్యంగా లోతట్టు ప్రాంతాల్లో నివసించే ప్రజలు సురక్షిత ప్రాంతాలకు తరలి పోవాలని.. అలాగే శిదిలావస్థలో వున్న భవనాలు, ఇండ్లల్లో నివసించే వారు సైతం సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని పోలీస్ కమిషనర్ సూచించారు. భారీ వర్షాల కారణంగా పోలీస్ కమిషనర్ ప్రజలకు పలు సూచనలు చేస్తూ అత్యవసరం ఉంటేనే బయటకు రావాలి,వెదర్ అప్డేట్స్ ఫాలో అవుతూ పనులు షెడ్యూల్ చేసుకోవాలని, వర్షంలో వాహనం పై ప్రయాణించే వారు వాహనాల కండీషన్ పరిశీలించుకోవాలని.వాహనదారులు నిదానంగా డ్రైవింగ్ చేయాల్సి వుంటుందని,అలాగేభారీ వర్షాలున్నప్పుడు బయటకు రావొద్దని, ముఖ్యముగా వర్షం కురుస్తున్న సమయంలో చెట్ల కింద నిలబడటం ప్రమాదకరమని,విద్యుత్ స్థంబాల దగ్గర్లో నిలబడటం, తాకడం చేయద్దని పోలీస్ కమిషనర్ ప్రజలకు సూచించారు. ఏదైనా విపత్కర పరిస్థితులు ఏర్పడితే తక్షణమే పోలీసులకు సమాచారం అందించాలని పోలీస్ కమిషనర్ ప్రజలను అప్రమత్తం చేశారు.

# నిరు పేదలకు వరం
## ముఖ్యమంత్రి సహాయ నిధి

**బ్లాక్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ నన్నెబోయిన రమేష్ యాదవ్**



**చెన్నారావుపేట, ఆగస్టు 12 (తరంగాలు):** ముఖ్యమంత్రి సహాయ నిధి నిరు పేదలకు వరం అని బ్లాక్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ నన్నెబోయిన రమేష్ యాదవ్ అన్నారు.చెన్నారావుపేట మండలం కేంద్రంలో మంగళవారం దొంతి మాధవ రెడ్డి ఆదేశాల మేరకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును బ్లాక్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ నన్నెబొయిన రమేష్ యాదవ్,నర్సంపేట మార్కెట్ డైరెక్టర్ కోరె కుమారస్వామి పంపిణీ చేసారు.మండల కేంద్రానికి చెందిన కంది రాజిరెడ్డి అనారోగ్యానికి గురై ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందారు.ఈ మేరకు బాధిత కుటుంబానికి అండగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు 8 వేలరూపాయల చెక్కును అందించారు.ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు గుగులోత్ ఈర్యా నాయక్, బొంత శ్రీను, మెంతుల రమేష్, తోట రాము,యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు కందిక ప్రవీణ్ కుమార్, హంస భద్రయ్య,కంది కట్టరెడ్డి,తోట శ్రీను,ఆనందం, యువజన కాంగ్రెస్ నాయకులు సిద్ధ క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుంది.






**-రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ,మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**-ఐక్యతతోఉంటే ఏదైనా సాధించగలం-మాజీ ఉప ముఖ్యమంత్రి తాటికొండ రాజయ్య**

**-మాదిగ జర్నలిస్టులకు నామినేటెడ్ పదవి ఇవ్వాలి**

**-టిఎంజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు బూర్గుల నాగేందర్ మాదిగ.**

**హైదరాబాద్,ఆగస్టు 12, తరంగాలు:** జర్నలిస్టుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. మంగళవారం హైదరాబాదులోని రవీంద్రభారతిలో తెలంగాణ మాదిగ జర్నలిస్టు ఫోరం రాష్ట్ర అధ్యక్షులు బూరుగుల నాగేందర్ మాదిగ అధ్యక్షతన జరిగిన ఆ సంఘం రెండవ రాష్ట్ర మహాసభ కు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. జర్నలిస్టుల సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని గుర్తు చేశారు. జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు, హెల్త్ కార్డులతో పాటు ఇంటి స్థలాలు ఇచ్చే విషయంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో చర్చిస్తానని హామీ ఇచ్చారు. జర్నలిస్టులు సమాజంలో ఉన్నత విలువలతో కూడిన వార్తలను రాయాలని సూచించారు. మెరుగైన సమాజాన్ని తీర్చిదిద్దడంలో జర్నలిస్టుల పాత్ర గొప్పదని కొనియాడారు. మాజీ ఉప ముఖ్యమంత్రి తాటికొండ రాజయ్య మాట్లాడుతూ మాదిగలు ఐక్యతతో ఉండి అన్ని రంగాల్లో తమ వాటా కోసం ఉద్యమించాలని సూచించారు.తెలంగాణ ఉద్యమంతో పాటు ఎన్నో సామాజిక ఉద్యమాల్లో జర్నలిస్టుల పాత్ర మరువలేనిదని అభివర్ణించారు. సృష్టిలో సమాజానికి డప్పు ద్వారా సమాచారాన్ని చేరవేసిన మొట్టమొదటి జర్నలిస్టు మాదిగేనని గుర్తు చేశారు. ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పిడమర్తి రవి, టిఎంఆర్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఇటుక రాజు మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు సంగీతపు రాజలింగం, మైసా ఉపేందర్ ప్రసంగించారు. టీఎంజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు బూరుగుల నాగేందర్ మాదిగ మాట్లాడుతూ మాదిగ జర్నలిస్టులకు రాష్ట్రస్థాయి నామినేటెడ్ పదవుల్లో అవకాశం కల్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం మానవతా కోణంలో పరిశీలించి పరిష్కరించాలని కోరారు. అనంతరం టీఎంజేఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బూర్గుల నాగేందర్,తక్కల్లపల్లి రాజేందర్ లకు దళితరత్న అవార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌరవ అధ్యక్షులు పాల్వాయి బాలయ్య, గౌరవ సలహాదారులు సుంచు లింగయ్య, జిలకర కృష్ణకర్, ప్రధాన కార్యదర్శి తక్కల్లపల్లి రాజేందర్, అధికార ప్రతినిధి పెండ్యాల సుమన్, ఉపాధ్యక్షులు మైలారపు ప్రేమ్ కుమార్, బొల్లెపాక రాజేష్, కాటేపాగ హుస్సేన్, పానుగంటి సురేందర్, కార్యదర్శులు కడియం నాగయ్య, పెద్దింటి శ్రీనివాస్, పుల్ల గళ్ళ శ్రీధర్, సుక్క అశోక్, అంకగళ్ల కరుణాకర్, దుబ్బ నాగేష్ తోపాటు రాష్ట్ర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ అంతర్జాతీయ యువజన దినోత్సవం

**-యువతకు అవగాహన సదస్సు**

**-ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ విజయ్ కుమార్..**






**మహబూబాబాద్., ప్రతినిధి, ఆగస్టు.12, ( తరంగాలు)** ప్రతి సంవత్సరం ఆగస్టు 12న "ప్రపంచవ్యాప్తంగా అంతర్జాతీయ యువజన దినోత్సవం" జరుపుకుంటారు. అందులో భాగంగా మంగళవారం పట్టణంలోని గవర్నమెంట్ డిగ్రీ కాలేజి నందు జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. రవి రాథోడ్ ఆదేశానుసారం ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ విజయ్ కుమార్, తెలంగాణ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఇంటెన్సిఫైడ్ ఐ సి క్యాంపెయిన్ అవేర్నెస్ ప్రోగ్రాం ఆన్ హెచ్ఐవి అండ్ ఎయిడ్స్, ఇంజక్షన్ యూత్ డే డిస్ట్రిక్ట్ స్టేటస్ యువజన దినోత్సవం నిర్వహించి మాట్లాడుతూ యువతలో సామాజిక బాధ్యత, సృజనాత్మకత, ఆరోగ్యకర జీవనశైలి, పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించడం ఈ దినోత్సవం ప్రధాన ఉద్దేశ్యం అని అన్నారు.ఈ సంవత్సరం థీమ్ పర్యావరణ పరిరక్షణలో యువత పాత్ర"గా నిర్ణయించబడిందని, ఈ నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా ర్యాలీలు,అవగాహన శిబిరాలు, క్రీడా పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు, పర్యావరణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు.యువతే దేశ భవిష్యత్తు. ఆరోగ్యవంతమైన సానుకూల ఆలోచనలు, సమాజ సేవా భావం ఇవన్నీ యువతలో ఉండాలి. మత్తు పదార్థాల నివారణ, ఆరోగ్య సంరక్షణలో యువత చురుకుగా ముందుకు రావాలి" అని అన్నారు. విద్యార్థులందరికీ హెచ్ఐవి ఎయిడ్స్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. యువసంఘాలు, విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వ ఉద్యోగులు ఈ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ విజయకుమార్, డిప్యూటీ డెమో కే. ప్రసాద్, కె.వి.రాజు హెల్త్ ఎడ్యుకేటర్, ఐ సి టి సి కౌన్సిలర్ రమేష్, డాక్టర్ వినోద్ కుమార్, సాంబశివరావు, కళాశాల ప్రిన్సిపల్ లక్ష్మణ్ నాయక్, ఎన్సిసి కోఆర్డినేటర్ శ్రీనివాసరావు, అధ్యాపకులు, కౌన్సిలర్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

# మొబైల్ ఫోరెన్సిక్ వాహనం ప్రారంభించిన వరంగల్ సీపీ



**వరంగల్ ప్రతినిధి, ఆగస్టు 12,తరంగాలు :** నేరానికి సంబంధించి సంఘటన స్థలంలో నిందితులను గుర్తించడంతో పాటు సాక్ష్యాధారాలను సేకరించే ఫోరెన్సిక్ విభాగాన్ని మరింత బలోపేతం చేస్తూ తెలంగాణ రాష్ట్ర ఫోరెన్సిక్ విభాగం వరంగల్ పోలీస్ కమిషనరేట్ నూతనంగా మొబైల్ ఫోరెన్సిక్ వాహనాన్ని అందజేసారు. ఈ వాహనాన్ని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ మంగళవారం వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రస్తుతం అందుబాటులో వున్న పరిజ్ఞానాన్ని వినియోగించుకొని అత్యాధునిక పరికరాల తో రూపోందించబడిన ఈ మొబైల్ ఫోరెన్సిక్ వాహనాని వరంగల్ కమిషనరేట్ పోలీసులకు మరింత మెరుగైన సేవలందించనున్నది. ఇకపై ఎద్కెనా నేరం జరిగిన ప్రదేశానికి ఫోరెన్సిక్, ఫింగర్ ప్రింట్ అధికారులు, సిబ్బంది ఈ మొబైల్ ఫోరెన్సిక్ వాహనంలో చేరుకోని సంఘటన జరిగిన స్థలం నుండి రక్తమరకలు, వ్రేలిముద్రలతో ఇతర సాక్ష్యాదారాలను సేకరించి ఈ మొబైల్ వాహనంలో ఏర్పాటు చేసిన ఆధునిక పరికరాలతో పరీక్షలను నిర్వహించి సంబంధిత దర్యాప్తు అధికారికి ప్రాథమిక సాక్ష్యాధారాలను అందజేయడం జరుగుతుందని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలియజేసారు.ఈ కార్యక్రమములో అదనపు డిసిపిలు రవి,సురేష్కుమార్, రిజినల్ ఎఫ్.ఎస్.ఎల్ జాయింట్ డైరెక్టర్ నీరజ, ఫింగర్ ప్రింట్ విభాగం ఇన్స్పెక్టర్లు రాజ్కుమార్,శ్రీధర్, ఆర్.ఐలు శ్రీధర్,స్పర్జన్రాజ్, శ్రీనివాస్,చంద్రశేఖర్, ఫింగర్ ప్రింట్ ఎస్.ఐ కిరణ్తో ఇతర పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బుర్ర ఉపేందర్ కు ఉత్తమ విద్యాసేవా పురస్కారం.






**పాలేరు ఆర్సీ ,12ఆగస్టు 12 (తరంగాలు ).** పాలేరు నియోజకవర్గంలో కూసుమంచి మండలంలోని అగ్రహారం గ్రామానికి చెందిన బుర్ర ఉపేందర్ కి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గుంటూరు లోని కార్డ్స్(కమ్యూనిటీ అండ్ రూరల్ డెవలప్ మెంట్ సొసైటీ) ఎన్జీవోస్ ఆధ్వర్యంలో బాల బాట ప్రోగ్రాం లో భాగంగా ఉత్తమవిద్యా సేవా పురస్కారం లభించింది. ఆర్గనైజేషన్ చైర్మన్ అండ్ ఫౌండర్ డా 'స్వర్ణలత చేతుల మీదుగా మంగళవారం గుంటూరు లోని ఆర్నాల్డ్ పాల్స్ ఆడిటోరియం జరిగిన కార్యక్రమంలో విద్యా సేవా రంగంలో ఉపేందర్ అవార్డును అందుకోవటం జరిగింది. ఆర్గనైజేషన్ సిల్వర్ జూబ్లీ సందర్భంగా ఈ అవార్డు వరించింది. ఉపేందర్ ను కార్డ్స్ సంస్థ డైరెక్టర్ మేరీ, డిప్యూటీ డైరెక్టర్ బేబీ, ఏరియా కో ఆర్డినేటర్ బాబూరావు, పలువురు శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఉపేందర్ మాట్లాడుతూ అనేకమంది విద్యార్థినీ, విద్యార్థులను హైదరాబాద్ పబ్లిక్ స్కూల్స్, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ సోషల్ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్, బీసీ వెల్ఫేర్, నవోదయ, కోరుకొండ సైనిక్ స్కూల్స్, నందు చేర్పించినందుకుగాను కార్డ్స్ ఆర్గనైజేషన్ వారి చేతుల మీదుగా ఉత్తమ విద్యాసేవ పురస్కారం అందుకున్నందుకు చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజేషన్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.


# శిక్షాకాలాన్ని పూర్తి చేసుకున్న దోషుల్ని విడిచిపెట్టండి..

### సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు



**న్యూఢిల్లీ ఆగస్టు 12 తరంగాలు**
సుప్రీంకోర్టు సంచలన తీర్పునిచ్చింది. జీవితకాల శిక్ష అనుభవించి, శిక్షా కాలాన్ని పూర్తి చేసుకున్న దోషులను విడిచి పెట్టాలని ఆదేశించింది. సుఖ్‌దేవ్ పెహల్వాన్ కేసులో అత్యున్నత న్యాయస్థానం ఈ తీర్పును ఇచ్చింది. 2002లో జరిగిన నితీశ్ కటారా మర్డర్ కేసులో సుఖ్‌దేవ్ దోషిగా శిక్షను అనుభవించాడు. అయితే 20 ఏళ్ల శిక్షాకాలాన్ని అతను పూర్తి చేసుకున్నాడని, అతన్ని జైలు నుంచి రిలీజ్ చేయాలని కోర్టు ఆదేశాలు ఇచ్చింది.సుఖ్‌దేవ్ పెహల్వాన్ లాంటి దోషులు.. నిర్దేశిత కాలం వరకు శిక్షను అనుభవించి ఉంటే, వాళ్లను రిలీజ్ చేయాలని కోర్టు తన తాజా తీర్పులో వెల్లడించింది. జైలు శిక్షా కాలాన్ని తగ్గించేందుకు రెమిషన్ అవసరం లేదని కోర్టు చెప్పింది.

# భారత్‌పై యూఎస్ టారిఫ్‌లు రష్యా ఆర్థిక వ్యవస్థకు పెద్ద దెబ్బ



**న్యూఢిల్లీ ఆగస్టు 12 తరంగాలు**
రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో చర్చలకు సమయం దగ్గరపడుతున్న వేళ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. రష్యా చమురు కొనుగోలు కారణంగా భారత్‌పై అమెరికా విధించిన భారీ సుంకాలు మాస్కో ఆర్థిక వ్యవస్థకు పెద్ద దెబ్బ అని వ్యాఖ్యానించారు. వైట్‌హౌస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు.అమెరికా విధిస్తున్న వాణిజ్య ఆంక్షలకుతోడు అంతర్జాతీయ ఒత్తిళ్లతో రష్యా ఆర్థిక వ్యవస్థ తీవ్రంగా దెబ్బతిన్నదని ట్రంప్ పేర్కొన్నారు. 'రష్యా ఆర్థిక పరిస్థితి ప్రస్తుతం ఏమంత బాగోలేదు. అమెరికా విధిస్తున్న వాణిజ్య ఆంక్షలు, అంతర్జాతీయ ఒత్తిళ్లతో మాస్కో ఆర్థిక వ్యవస్థ తీవ్రంగా దెబ్బతిన్నది. రష్యా తమ దేశాన్ని తిరిగి నిర్మించుకోవాల్సి వస్తుంది. అది చాలా పెద్దదేశం. రాణించడానికి అనేక అవకాశాలున్నాయి. వారివద్ద నుంచి అత్యధికంగా చమురు కొనే దేశం భారత్‌పై 50 శాతం టారిఫ్ వేస్తామని మేం హెచ్చరించాం. చెప్పినట్లే చేశాం. ఇది ముమ్మాటికీ రష్యాకు పెద్ద దెబ్బ' అని ట్రంప్ వ్యాఖ్యానించారు. ఇక రష్యా అధ్యక్షుడు పుతిన్ అమెరికా పర్యటనకు రానుండటం ఎంతో గౌరవప్రదంగా భావిస్తున్నట్లు ట్రంప్ చెప్పారు. పుతిన్‌తో నిర్మాణాత్మక సంప్రదింపులు జరుగుతాయని భావిస్తున్నట్లు పేర్కొన్నారు.

# ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం





**చెన్నారావుపేట ఆగస్టు 12 (తరంగాలు)**
దొంతి మాధవ రెడ్డి లింగగిరి గ్రామం నుండి జల్లి వరకు నర్సంపేట కి కనెక్ట్ అయ్యే రోడ్డు విశాలంగా డబల్ రోడ్డు వేయడం జరిగింది. ఇందుకుగాను మాధవ రెడ్డి చిత్రపటానికి మండల ప్రచార కార్యదర్శి మాదారపు చరణ్ కుమార్ ఆధ్వర్యంలో పాలభిషేకం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు చిందం కుమార్ , మాజీ సర్పంచ్ ఎంపీటీసీ మాదారపు చంద్రయ్య, మాజీ సర్పంచ్ లు మాదారపు భాస్కర్, బొమ్మనాపెల్లి గణేష్,మాజీ ఎంపీటీసీ బూడిది వెంకటేశ్వర్లు, గ్రామ సీనియర్ నాయకులు మంద సోమయ్య , చీకటి పెద్ద రాజు సీనియర్ నాయకుడు సప్పిడి సాగర్ మాజీ వార్డ్ నెంబర్ తాడేం ప్రభాకర్ , బురుగు సుధాకర్ , ఉడుగుల యాకంతం, సప్పిడి నరేష్ కుక్కల అశోక్ పులి అశోక్, బూడిది చిన్న వెంకన్న, ,పులి ప్రణయ్ , పసునూరి ప్రణయ్ కుక్కల కుమార్, కడగండ్ల అశోక్ కూరపాటి సదయ్య రాకం సురేందర్ మాదారపు రఘు, మాదారపు ఎనోష్, కట్కూరి సాయిలు, డబ్బా వెంకన్న, తదితరులు పాల్గొని కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం సిఎంఆర్ఎఫ్ చెక్ లు కూడా పంపిణి చేయడం జరిగింది.

# అమెరికా-చైనా మధ్య ట్రేడ్ డీల్‌కు మరో 90 రోజులు విరామం

**న్యూఢిల్లీ ఆగస్టు 12 తరంగాలు**
రష్యా చమురు కొనుగోలును కారణంగా చూపి భారత్‌పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారీస్థాయిలో ప్రతీకార సుంకాలు విధించిన విషయం తెలిసిందే. న్యూఢిల్లీపై ఏకంగా 50 శాతం సుంకాలు విధించారు.ప్రస్తుతం 25 శాతం టారిఫ్ అమల్లోకి వచ్చింది. ఆగస్టు 27 నుంచి మిగతా 25 శాతం టారిఫ్ అమలులోకి రానుంది. అయితే, రష్యా చమురు కొనుగోలు చేస్తున్న చైనా విషయంలో మాత్రం ట్రంప్ భిన్నవైఖరితో ముందుకెళ్తున్నారు. డ్రాగన్‌పై ఎలాంటి టారిఫ్‌లు బాదడం లేదు. తొలుత చైనాపై భారీగా టారిఫ్‌ల బాంబ్ పేల్చిన ట్రంప్.. ఆ తర్వాత వెనక్కి తగ్గారు. ఇప్పుడు చైనాతో వాణిజ్య ఒప్పందానికి మరో 90 రోజుల విరామం ప్రకటించారు. ఇందుకు సంబంధించిన ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌పై సంతకం చేశారు. వాణిజ్య ఒప్పందం చర్చల గడువును పొడిగించినట్లు చైనా కూడా తన అధికారిక మీడియాలో పేర్కొంది. రెండు దేశాలూ ఇటీవలే పోటాపోటీగా సుంకాలు




విధించుకున్న విషయం తెలిసిందే. చైనా నుంచి దిగుమతయ్యే వస్తువులపై 145 శాతం టారిఫ్‌లు విధించనున్నట్లు ట్రంప్ ఈ ఏడాది ఏప్రిల్‌లో ప్రకటించారు. ఇక చైనా సైతం అమెరికాపై 125 శాతం సుంకాలను విధిస్తున్నట్లు ప్రకటించింది. అయితే, ఈ ఏడాది మేలో అమెరికా, చైనా మధ్య కీలక ట్రేడ్ డీల్ కుదిరింది. ఇరుదేశాలు సుంకాలను భారీగా తగ్గించేందుకు ఓ అంగీకారానికి వచ్చాయి. ఈ ఒప్పందం ప్రకారం.. అమెరికా దిగుమతులపై చైనా సుంకాలను 125 నుంచి 10 శాతానికి తగ్గించింది. మరోవైపు చైనా దిగుమతులపై అమెరికా సుంకాలను 145 నుంచి 30 శాతానికి తగ్గించింది. ఈ తగ్గింపు 90 రోజులు మాత్రమే అమల్లో ఉండేలా ఇరు దేశాలూ ఒప్పందం కుదుర్చుకున్నాయి. ఆ ఒప్పందం మంగళవారం అర్ధరాత్రితో ముగియనుంది. దీంతో ట్రంప్ తాజాగా డ్రాగన్‌తో వాణిజ్య ఒప్పందానికి మరో 90 రోజుల విరామం ఇస్తూ నిర్ణయం తీసుకున్నారు. మరోవైపు రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్న చైనాపై ప్రతీకార సుంకాలు విధించాలా? వద్దా? అనే అంశంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్? పేర్కొన్నారు. ఎందుకంటే, రష్యా నుంచి చమురు కొనుగోలు విషయంతో సంబంధం లేని, అనేక అంశాలు అమెరికా-చైనా సంబంధాలను ప్రభావితం చేస్తాయని ఆయన అన్నారు.

# ఓట్ల చోరీపై ఇండియా ఫోరం వినూత్న నిరసన



**న్యూఢిల్లీ ఆగస్టు 12 తరంగాలు**
'ఓట్ల చోరీ'పై పార్లమెంట్‌లో ఇండియా ఫోరం మంగళవారం వినూత్నంగా నిరసన తెలిపింది. మహిళా ఓటరు మింతా దేవి ముఖం ముద్రించి ఉన్న టీషర్ట్స్ ధరించి నిరసనలో పాల్గంది. టీషర్ట్ వెనుక భాగంలో 124 నాటౌట్ అని రాసి ఉంది. ప్రియాంకగాంధీ, గౌరవ్ గొగోయ్, వామపక్షాలు సహా డిఎంకె, తృణమూల్ కాంగ్రెస్, ఎన్‌సిపి (ఎస్‌పి), శివసేన ఉద్ధవ్ వర్గానికి చెందిన పలువురు ఎంపిలు ఈ టీషర్ట్స్ ధరించి నిరసన తెలిపారు. బీహార్‌లో దారుంధ అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన మింతా దేవి వయస్సు ఓట్ల జాబితాలో 124 సంవత్సరాలుగా పేర్కొన్న సంగతి తెలిసిందే. ఆగస్ట్ 7న కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ మీడియా సమావేశంలో ఆమె పేరు సహా ఓటర్ల జాబితా ప్రకారం 100 సంవత్సరాల కన్నా ఎక్కువ వయస్సు ఉన్న ఇద్దరు మహిళల పేర్లను వెల్లడించారు. అయితే గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ ప్రకారం జీవించి ఉన్న అతి పెద్ద వయస్కురాలు యుకెకి చెందిన ఎథెల్ కాటర్‌హామ్ (115) అని కాంగ్రెస్ స్పష్టం చేసింది. మింతా దేవి మొదటిసారి ఓటరుగా నమోదు చేసుకున్నారని కాంగ్రెస్ సభ్యులు మాణికం ఠాగూర్ తెలిపారు. ఆమె వయస్సు 124 సంవత్సరాలుగా పేర్కొన్నారని, ఇటువంటి మోసాలపై చర్చ జరపాలని కోరుకుంటున్నామని అన్నారు. ఎన్నికల సంఘం (ఇసి) బిజెపికి అనుకూలంగా మారడంతో ఓటర్ల జాబితా పూర్తిగా ఇటువంటి మోసాలతో నిండి ఉందని మండిపడ్డారు. బీహార్ ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)కి వ్యతిరేకంగా గత 15రోజులుగా ఇండియా ఫోరం పార్లమెంట్ ఆవరణలో నిరసన చేపడుతోంది.

# ఆగివున్న విమానాన్ని ఢీకొట్టిన మరో విమానం




**వాషింగ్టన్ ఆగస్టు 12 తరంగాలు**
మోంటానా విమానాశ్రయంలో ఒక విమానం మరో విమానాన్ని ఢ కొట్టడంతో పెద్ద ఎత్తున మంటలు చెలరేగినట్లు అధికారులు తెలిపారు. నలుగురు వ్యక్తులతో ప్రయాణిస్తున్న సింగిల్ ఇంజిన్ విమానం సోమవారం మధ్యాహ్నం 2.00 గంటల సమయంలో కాలిస్పెల్ సిటీ విమానాశ్రయంలో ల్యాండ్ అయ్యేందుకు యత్నిస్తోంది. పైలెట్ విమానంపై నియంత్రణ కోల్పోవడంతో రన్‌వేపైకి దూసుకువెళ్లి, ఆగి వున్న పలు విమానాలను ఢీ కొట్టినట్లు కాలిస్పెల్ పోలీస్ చీఫ్ జోర్డాన్ వెనెజియో పేర్కొన్నారు. దీంతో పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయని, ఆ ప్రాంతమంతా దట్టమైన పొగ అలుముకుందని అన్నారు. నలుగురు ప్రయాణికులు స్వల్పగాయాలతో బయటపడినట్లు కాలిస్పెల్ పోలీస్ చీఫ్ జోర్డాన్ వెనెజియో తెలిపారు. ప్రమాదానికి కారణమైన టిబిఎం 700 టర్బోప్రాప్ వాషింగ్టన్‌లోని పుల్‌మాన్ నుండి బయలుదేరిందని జాతీయ రవాణా భద్రతా బోర్డ్ తెలిపింది.

# ఎన్నికల సంఘం తనపని తాను సరిగా చేయడం లేదు



**న్యూఢిల్లీ ఆగస్టు 12 తరంగాలు**
కేంద్ర ఎన్నికల సంఘం తనపని తాను సక్రమంగా చేయడం లేదని లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం, కేంద్ర ఎన్నికల సంఘం తీరు భారత రాజ్యాంగాన్ని అపహాస్యం చేసేలా ఉందని ఆయన అన్నారు. రాజ్యాంగ పరిరక్షణ కోసం తమ పోరాటం కొనసాగుతుందని చెప్పారు.ఒక మనిషి, ఒక ఓటు అనేది రాజ్యాంగానికి భూమిక అని రాహుల్‌గాంధీ అన్నారు. ఒకరికి ఒక ఓటు అనే అంశాన్ని ఈసీ తుంగలో తొక్కిందని విమర్శించారు. ఈసీ తీరుతో రాజ్యాంగానికి విఘాతమని, తాము రాజ్యాంగాన్ని కాపాడుతూ వస్తున్నామని చెప్పారు. ఒకరికి ఒక ఓటే ఉండేలా చూసే బాధ్యత ఎన్నికల సంఘానిదని, కానీ ఎన్నికల సంఘం తన బాధ్యతను సక్రమంగా నెరవేర్చడం లేదని ఆరోపించారు. దుష్టశక్తుల బారినుంచి తాము రాజ్యాంగాన్ని కాపాడుతూ వస్తున్నామని, ఇక ముందు కూడా రాజ్యాంగాన్ని కాపాడుతూనే ఉంటామని రాహుల్‌గాంధీ చెప్పారు. ఎన్నికల సంఘం అవకతవకలకు పాల్పడుతున్న తీరుపై గతంలో తమ దగ్గర రుజువులు లేవని, ఇప్పుడు రుజువులు ఉన్నాయని అన్నారు. రాజ్యాంగ పరిరక్షణలో వెనకడుగు వేసే సమస్యే లేదని వ్యాఖ్యానించారు.

# పౌరసత్వాన్ని నిర్ణయించే అధికారం ఇసికి లేదు : పిటిషనర్లు



**న్యూఢిల్లీ ఆగస్టు 12 తరంగాలు**
పౌరసత్వాన్ని నిర్ణయించే అధికారం ఎన్నికల సంఘం(ఇసి)కి లేదని పిటిషనర్లు వాదించారు. అసెంబ్లీ ఎన్నికలకు కొన్ని నెలల ముందు ఎన్నికల సంఘం (ఇసి) చేపడుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు మంగళవారం విచారణ చేపట్టింది. విచారణ సందర్భంగా పిటిషనర్లు ఎస్ఐఆర్ రాజ్యాంగ ప్రాతిపదికను ప్రశ్నించారు. పౌరసత్వాన్ని నిరూపించేందుకు ఆధార్, ఓటర్ కార్డ్ మినహా డిమాండ్ చేసిన ఇతర పత్రాలపై నిర్ణయం తీసుకునే అధికారం ఇసికి లేదని వాదించారు. పౌరసత్వం భారత ప్రభుత్వానికి ముఖ్యంగా కేంద్ర హోంశాఖ అధికార పరిధి కిందకు వస్తుందని వాదించారు. పౌరసత్వాన్ని నిర్ణయించడానికి ఆధార్ సరిపోదని ఇసి చెబుతోందని, కానీ పౌరసత్వాన్ని నిర్ణయించే అధికారం వారికి లేదని, ఓటర్ల గుర్తింపును మాత్రమే నిర్ధారించాల్సి వుందని కోర్టు పేర్కొంది.

# జమిలి ఎన్నికలపై పార్లమెంటరీ ప్యానెల్ గడువు పొడిగింపు


**న్యూఢిల్లీ ఆగస్టు 12 తరంగాలు**
జమిలీ ఎన్నికలపై పార్లమెంటరీ ప్యానెల్ నివేదిక గడువును శీతాకాల సమావేశాల చివరి వారం వరకు పొడిగించింది. లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలను ఒకే సారి నిర్వహించే విధానాన్ని అమలు చేసే రెండు బిల్లులను పార్లమెంటరీ ప్యానెల్ పరిశీలిస్తోన్న సంగతి తెలిసిందే. జాయింట్ కమిటీ ఆఫ్ పార్లమెంట్ (జెపిసి) చైర్మన్ పి.పి.చౌదరి ప్రతిపాదించిన తీర్మానాన్ని సభ మూజువాణి ఓటుతో ఆమోదించింది. ఈ తీర్మానం ప్రకారం.. 2025 శీతాకాల సమావేశాల చివరి వారం మొదటిరోజు వరకు ప్యానెల్ తన నివేదికను సమర్పించడానికి గడువు ఇచ్చింది. రాజ్యాంగం (129వ సవరణ) బిల్లు, 2024 లోక్‌సభ, అన్ని రాష్ట్రాల అసెంబ్లీలకు ఒకేసారి ఎన్నికలు (జమిలీ) నిర్వహించడానికి రాజ్యాంగాన్ని సవరించేందుకు యత్నిస్తోంది. ఏకకాల ఎన్నికల్లో భాగంగా కేంద్రపాలిత ప్రాంతాల అసెంబ్లీలకు ఎన్నికలు నిర్వహించే మరో బిల్లును కూడా సవరిస్తోంది. జమిలీ ఎన్నికలకు దేశవ్యాప్తంగా తీవ్ర వ్యతిరేక వ్యక్తమైంది.

# ఆ సినిమా అంత కంఫర్ట్ గా అనిపించలేదు..

## ఓ ఛాలెంజ్‌లా తీసుకున్నా.. అనుపమ..



అనుపమ పరమేశ్వరన్.. ప్రత్యేకంగా పరిచయం అవసరంలేని హీరోయిన్. ప్రేమమ్ సినిమాతో మలయాళంలో నటిగా సినీప్రయాణం స్టార్ట్ చేసిన ఈ అమ్మడు.. ఎక్కువగా తెలుగులోనే సినిమాలు చేసింది. హిట్టు, ఫ్లాపులతో సంబంధం లేకుండా వరుస సినిమాలతో అలరించింది.అంతేకాదు.. ఈ అమ్మడు ఎక్కువగా హోమ్లీ పాత్రలతోనే ప్రేక్షకులను ఆకట్టుకుంది. పెద్దగా గ్లామర్ షో చేయకుండా కర్లీ హెయిర్.. చూడచక్కని అందం.. సహజ నటనతో జనాలను కట్టిపడేసింది. కానీ కెరీర్ మొత్తంలో మొదటిసారి టిల్లు స్క్వేర్ సినిమమతోత తనలోని కొత్త యాంగిల్ పరిచయం చేసింది.ఇందులో గ్లామరస్ పాత్రలో.. స్కర్ట్స్ వేసుకుని.. లిప్ లాక్ సీన్లలో కనిపించేసరికి అభిమానులు షాకయ్యారు. అనుపమ ఇలాంటి పాత్రలో కనిపించడమేంటీ అని ఆశ్చర్యపోయారు. తాజాగా ఈ సినిమా గురించి ఆసక్తికర విషయాలు చెప్పుకొచ్చింది అనుపమ. ఆమె నటించిన పరదా ఈ సినిమా ఈ నెల 22న విడుదల కానుంది.టిల్లు స్క్వేర్ సినిమా సమయంలో తాను అంతగా కంఫర్ట్ లేరన్న విషయాన్ని బయటపెట్టింది. తన అభిమానులకు అలాంటి పాత్ర చేయడం నచ్చలేదని.. ఆ సినిమాలో చేసిన క్యారెక్టర్ ఒప్పుకోవడానికి చాలా టైమ్ పడ్డిందని.. చెయ్యాలా వద్దా అని చాలాసార్లు ఆలోచించానని తెలిపింది.సెట్ కు వెళ్లి 100 శాతం కాన్ఫిడెంట్ గా లేకుండా చేసిన సినిమా అది.. కానీ సినిమాలో గానీ.. ప్రమోషన్లలో గానీ ఆ డ్రెస్సులు వేసుకోవడం అంతగా కంఫర్ట్ గా అనిపించలేదు. వేర్వేరు సినిమాల్లో చేసినట్లే ఇది ఓ ఛాలెంజ్ లా అనిపించింది. ఆ పాత్ర చాలా బలమైనదని భావించాను. సినిమా రిలీజ్ అయ్యాక కూడా హీరోకు సమానంగా ఉందని అన్నారు అంటూ చెప్పుకొచ్చింది.




# అక్షయ్‌కుమార్, అర్షద్ వార్సీ 'జాలీ ఎల్ఎల్‌బీ 3' టీజర్ రిలీజ్

బాలీవుడ్ స్టార్ నటులు అక్షయ్‌కుమార్ , అర్షద్ వార్సీ  ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'జాలీ ఎల్ఎల్‌బీ 3'. కోర్టు రూమ్ డ్రామాగా రాబోతున్న ఈ చిత్రం 'జాలీ ఎల్ఎల్‌బీ' సిరీస్‌లో రాబోతున్న మూడో చిత్రం. మొదటి చిత్రంలో జాలీగా అర్షద్ వార్సీ నటించి హిట్‌ని అందుకోగా.. రెండో పార్టులో అక్షయ్‌కుమార్ జాలీగా నటించి హిట్‌ని అందుకున్నాడు. ఇప్పుడు వీరిద్దరూ కలిసి జాలీ ఎల్ఎల్‌బీ 3లో రాబోతున్నారు. ఈ సినిమాకు సుభాష్ కపూర్ దర్శకత్వం వహిస్తుండగా.. అలోక్ జైన్, అజిత్ అంధారే నిర్మిస్తున్నారు. ఈ చిత్రం సెప్టెంబర్ 19న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి టీజర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. నిజ జీవిత సంఘటనల ఆధారంగా రాబోతున్న ఈ టీజర్ ఫుల్ ఫన్నీగా సాగింది.

# నెగెటివ్ పీఆర్‌పై పూజాహెగ్డే ఇంట్రెస్టింగ్ కామెంట్స్



తెలుగుతోపాటు పాన్ ఇండియా ప్రేక్షకులకు పెద్దగా ఇంట్రడక్షన్ అవసరం లేని భామ పూజాహెగ్డే. చాలాకాలంగా సరైన బ్రేక్ కోసం ఎదురుచూస్తున్న పూజాహెగ్డే ప్రస్తుతం రజినీకాంత్ నటిస్తోన్న కూలీలో మోనికా సాంగ్‌లో మెరువబోతుందని తెలిసిందే. అయితే సినిమా స్టార్లపై నెగెటివ్ పీఆర్ (ప్రచారం), సోషల్ మీడియాలో ట్రోలింగ్స్ రావడం కొత్తేమీ కాదు.గతేడాది తనపై జరిగిన పెయిడ్ నెగెటివ్ పీఆర్ క్యాంపెయిన్ గురించి తొలిసారి స్పందించిన పూజా హెగ్డే తనను ఎలా తీవ్రంగా ట్రోల్ చేశారో, తనను టార్గెట్ చేసినప్పుడు తనకు ఎలా అనిపించిందో ఇటీవలే ఒక ఇంటర్వ్యూలో షేర్ చేసుకుంది. నెగెటివ్ పీఆర్ తనతోపాటు తన కుటుంబంపై ఎలాంటి ప్రభావాన్ని చూపించిందో చెప్పింది పూజాహెగ్డే.నాపై నెగెటివ్ పీఆర్ మొదలైనప్పుడు ఓ విషయాన్ని చదివిన మా అమ్మ వారంతా ఎందుకిలా చెప్తున్నారు..అని అడిగింది. అయితే దాన్ని నేనొక ప్రశంసగా తీసుకుంటా. ఎందుకంటే ఒకవేళ ఎవరైనా మనల్ని కిందకి తోయాలని చూస్తే.. మనం వారి కంటే పైన ఉన్నామని అర్థం. నా కంటే పైన ఉన్న వ్యక్తిని మాత్రమే నేను కిందికి లాగగలను. అందుకే అమ్మతో నేను 'సరే అమ్మా.. వారిని అలాగే వదిలేయ్' అని చెప్పేదాన్ని అని పూజా హెగ్డే వెల్లడించింది.అంతేకాదు తాను కర్మ అంటే చాలా భయపడతానని చెప్పింది పూజాహెగ్డే. మనం చేసిన ఏ మంచైనా, చెడైనా.. మళ్లీ తిరిగొస్తాయన్న కర్మ సిద్ధాంతాన్ని తాను బలంగా నమ్ముతానని చెప్పింది. నేను స్క్రీన్‌పై కనిపించినప్పుడు జనాలు పేపర్లు విసిరేసి నాపై చూపించే ప్రేమ ప్రత్యక్షంగా కనిపిస్తుందని.. అభిమానులు, ప్రేక్షకులు ఎయిర్‌పోర్టులో నన్ను సెల్ఫీలు అడుగుతుంటారు. వారే కల్మషం లేని నిజమైన ప్రేమ చూపించే వ్యక్తులు.. అని చెప్పింది. సోషల్ మీడియాలో కనిపించేవారంతా నిజమైన వారు కాదని.. వారంతా నకిలీ (ఫేక్) వ్యక్తులంది పూజా హెగ్డే. మీరు ఒకవేళ వారి పేర్లపై క్లిక్ చేస్తే ఆ పేర్లపై ఎలాంటి పోస్టులు కనిపించవని.. దారుణంగా ట్రోల్స్ చేసే వ్యక్తులెవరో తనకు తెలియదన్నది పూజాహెగ్డే. ఇప్పుడీ కామెంట్స్ నెట్టింట రౌండప్ చేస్తున్నాయి.




# జాన్వీ కపూర్ 'పరమ్ సుందరి' ట్రైలర్ చూశారా.!

బాలీవుడ్ యువ నటులు జాన్వీ కపూర్, సిద్ధార్థ్ మల్హోత్రా జంటగా నటిస్తున్న తాజా చిత్రం 'పరమ్ సుందరి'  ఈ సినిమాకు తుషార్ జలోటా దర్శకత్వం వహిస్తుండగా.. మ్యాడాక్ ఫిల్మ్స్ బ్యానర్‌పై దినేశ్ విజన్ నిర్మిస్తున్నారు. ఈ చిత్రం ఆగష్టు 29న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి ట్రైలర్‌ను విడుదల చేశారు మేకర్స్. ఈ ట్రైలర్ చూస్తుంటే పంజాబీ, మలయాళీ ప్రేమకథాగా ఈ చిత్రం తెరకెక్కుతోంది. ప్రస్తుతం ఆకట్టుకుంటున్న ఈ ట్రైలర్‌ను మీరు చూసేయండి. ఈ చిత్రంలో సంజయ్ కపూర్, మంజ్యోత్ సింగ్, రెంజి పనీకర్ వంటి నటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు.



# కేరాఫ్ కంచరపాలెం' దర్శకుడి కొత్త సినిమా.. టైటిల్ ఇదే

కేరాఫ్ కంచరపాలెం' ,'ఉమా మహేశ్వర ఉగ్ర రూపస్య' వంటి చిత్రాలతో స్టార్ డైరెక్టర్‌గా గుర్తింపు తెచ్చుకున్న దర్శకుడు వెంకటేశ్ మహా చాలా రోజుల తర్వాత తన కొత్త సినిమాను ప్రారంభించాడు. వెంకటేశ్ మహా దర్శకత్వంలో రాబోతున్న తాజా చిత్రం రావుబహదూర్ . ఈ సినిమాలో సత్యదేవ్ కథానాయకుడిగా నటించబోతున్నాడు. తాజాగా ఈ సినిమా నుంచి మేకర్స్ టైటిల్‌తో పాటు ఫస్ట్ లుక్‌ని విడుదల చేసింది. ఇందులో సత్యదేవ్ రావు బహదుర్ అనే జమీందార్ పాత్రలో కనిపించబోతున్నట్లు తెలుస్తుంది. జీఎంబీ, శ్రీచక్ర ఎంటర్‌టైనమెంట్స్ బ్యానర్లపై అనురాగ్ రెడ్డి, చింత గోపాలకృష్ణ రెడ్డి, శరత్ చంద్ర నిర్మించబోతున్నారు. ఈ ఫస్ట్ లుక్ చూస్తుంటే.. సత్యదేవ్ వృద్ధుడి పాత్రలో ఉండగా.. అతడి చూట్టు చిన్నపిల్లలు ఉండడం చూడవచ్చు. ఈ సినిమాను వచ్చే ఏడాది సమ్మర్‌లో ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది.

Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1  indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 .  Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**